చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

నిజామాబాద్
బుధవారం
18.06.2025

సంపుటి : 15 సంచిక: 277
పేజీలు: 8 వెల: రూ.5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్

## మంధాన @1.. ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం



భారత మహిళల క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన ఐసీసీ ర్యాంకింగ్స్‌లో సత్తా చాటింది. గత ఏడాదిన్నరకాలంగా ఈ ఫార్మాట్‌లో నిలకడగా రాణిస్తున్న మంధాన.. ఐసీసీ తాజాగా విడుదల చేసిన మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఆరేండ్ల (చివరిసారిగా 2019లో) తర్వాత ఆమె అగ్రస్థానానికి చేరుకోవడం ఇదే తొలిసారి. 727 రేటింగ్ పాయింట్లతో మంధాన మొదటి స్థానంలో నిలవగా ఇంగ్లండ్ సారథి సీవర్ బ్రంట్ 719 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్డ్ 719 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. మంధాన తర్వాత భారత్ నుంచి జెమీమా రోడ్రిగ్స్ (14), హర్మన్‌ప్రీత్ (15) మాత్రమే టాప్-20లో చోటు దక్కించుకున్నారు. వన్డేలలో మొదటి స్థానాన ఉన్న మంధాన.. టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో నాలుగో స్థానంలో ఉంది.

## మంత్రి సీతక్క గారిని కలిసిన ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



**చట్టం జుక్కల్:** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నూతన ఇన్ ఛార్జి మంత్రిగా నియమింపబడ్డ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క )ని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఈరోజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పీఆర్ రోడ్స్ కు అదనపు నిధులు కేటాయించాలని, నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని మంత్రి సీతక్క ని కోరడం జరిగింది..



# ఆషాఢ బోనాల ఉత్సవాలతో తెలంగాణ ఖ్యాతి విశ్వవ్యాప్తం కావాలి



- తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా బోనాల ఉత్సవాల నిర్వహణ
- జూన్ 26న గోల్కొండ శ్రీ జగదాంబ ఆలయంలో తొలి బోనంతో ప్రారంభం
- భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- షి టీమ్ లు ఏర్పాటు చేసి మహిళలకు ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ చేయాలి–మంత్రి పొన్నం ప్రభాకర్ ..

**చట్టం, సికింద్రాబాద్:** హైదరాబాద్ కా షాన్ గా గోల్కొండ నుండి తొలి బోనంతో ప్రారంభమయ్యే ఆషాఢ బోనాల ఉత్సవాలతో తెలంగాణ ఖ్యాతి విశ్వవ్యాప్తం కావాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం గోల్కొండ కోట ఆవరణలో పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బి, విద్యుత్, దేవాదాయ, వైద్య ఆరోగ్య, జిహెచ్ఎంసి, అగ్నిమాపక, టూరిజం, సమాచార శాఖ అధికారులతో శ్రీ జగదాంబ మహంకాళి దేవస్థానంలో బోనాల కార్యక్రమం ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బోనాల ఉత్సవాల సందర్భంగా ప్రజలకు,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు నిరంతర పర్యవేక్షణ, చేయాలని, ఆర్ అండ్ బి భక్తులకు ఇబ్బందిగా కలగకుండా బారీ గేట్స్, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని, నిరంతరం విద్యుత్ శాఖ విద్యుత్ ను సరఫరా చేయాలని, రెవెన్యూ శాఖ ఏర్పాట్లను పర్యవేక్షించాలని, బోనాలు ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో సేవాభావంతో పనిచేయాలని సూచించారు. చాలా సంవత్సరాలు గా హైదరాబాద్ కా షాన్ గా గోల్కొండ నుండి తొలి బోనం జూన్ 26 న ప్రారంభం అవుతుందని ఎలాంటి లోటుపాట్లు లేకుండా భక్తులకు అసౌకర్యం లేకుండా ఈ ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటకులు తొలి బోనం గోల్కొండ లో జరిగే ఉత్సవాలు పాల్గొనేలా చేయాలన్నారు. ప్రపంచ సాంకేతికత పెరిగిన ఆషాఢ మాస బోనం నెత్తిమీద పెట్టుకొని వస్తున్నామని,గోల్కొండ బోనాలకు అధికారులు సమన్వయంతో పని చేయాలని మంత్రి తెలిపారు.పోలీస్ లు ఎక్కడ ఇబ్బందులు లేకుండా భద్రత చర్యలు చేపట్టాలని,కోట కింద భక్తుల క్యూ ఎక్కువగా ఉంటుందని బారికేడ్లు ఏర్పాటు చేసి జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. జీహెచ్ఎంసీ శానిటేషన్ సిబ్బంది ఉండేలా చూసుకోవాలి , తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని,నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని,అదనంగా జనరేటర్లు ఏర్పాటు చేయాలన్నారు. హెల్త్ క్యాంప్ లు , అంబులెన్స్ లు ఏర్పాటు,షి టీమ్ లు ఏర్పాటు చేసి మహిళలకు ఇబ్బందులు లేకుండా పర్యవేక్షణ చేయాలన్నారు.అగ్ని ప్రమాదాలు జరగకుండా ఫైర్ విభాగం అప్రమత్తంగా ఉండి, అగ్నిమాపక వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.గోల్కొండ కు ఆర్టీసి హైదరాబాద్ లోని పలు బస్ స్టాప్ ల నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని,మహిళలకు ఉచితంగా బస్సులు ఉన్నందున భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందన్నారు.సమాచార ప్రసార శాఖ ఉత్సవాలను లైవ్ టెలికాస్ట్ చేస్తుంది.. సాంస్కృతిక శాఖ తో సమన్వయం చేసుకోవాలని,టూరిజం నుండి హరిత హోటళ్లు ,లేక్స్ టూరిజం స్పాట్స్ పై డిస్ ప్లే చేయాలన్నారు.బోనాల ఉత్సవాలు విజయవంతం చేయడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిన ప్రజల సహకారం తప్పక ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, శాసనసభ్యులు కౌసర్ మోహియోద్దీన్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, అదనపు కలెక్టర్ జి ముకుంద రెడ్డి, డిసిపి చంద్రశేఖర్, వివిధ దేవాలయ చైర్మన్లు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకం




**చట్టం పెద్దపల్లి ప్రతినిధి :** జిల్లా అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకం అని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం ఐడి ఓసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్థానిక శాసన సభ్యులు గంద్ర సత్యనారాయణ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, తో కలిసి జిల్లా స్థాయి సమీక్షా సమావేశం అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకం అని ఎల్లపుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన ఇందిర ఇల్లు అర్హులైన నిరుపేదలకు చెందాలని పూర్తిస్థాయిలో అధికారులు విచారణ జరిపి అనారులను గుర్తించి తొలగించాలని అన్నారు. తొందరపడి తప్పులు చేయొద్దని, రేషన్ కార్డుల జారీ చేసేందుకు విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమ ల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. సన్న బియ్యం పంపిణీలో క్వాలిటీ, క్వాంటిటీ ఉండాలని, నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. అక్రమాలకు పాల్పడితే ఎలాంటి పైరవీలకు అవకాశం లేకుండా 6ఏ కేసు నమోదులు చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు గురించి మాట్లాడుతూ మంత్రి, ఎమ్మెల్యే లు చెప్పినా పైరవీలకు అవకాశం లేకుండా నిరూపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సూచించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని గ్రామాల్లో నిర్వహించాలని తెలిపారు. ఎలాంటి దరఖాస్తులు ప్రజల నుండి వస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఖాళీగా ఉన్న చౌక దుకాణాలు భర్తీ చేయాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం పథకంలో పాడి గేదెల యూనిట్లు ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, ఎస్పి కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో అభివృద్ధే ఆయుధం



**చట్ట, ఎల్లారెడ్డి:** ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న ప్రజా నాయకుడు ఎమ్మెల్యే మదన్ మోహన్ అభివృద్ధి కార్యక్రమాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని అందించనున్నాయనే ధీమా పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. అభివృద్ధి, పారదర్శక పాలన, సేవామూల్యం – ఈ మూడు నిలయాల్లో ఆయన చూపిన కృషి ఇప్పుడు పల్లె పల్లె చర్చగా మారింది.

**స్థానిక సంస్థలపై పూర్తి పట్టు కోసం వ్యూహాత్మకంగా కాంగ్రెస్ ముందంజ**

స్థానిక సంస్థల ఎన్నికల కోసం ముందుగానే సిద్ధమైన కాంగ్రెస్ పార్టీ, ప్రతి గ్రామస్థాయిలో కమిటీలను చురుకుగా నడిపిస్తూ, సీనియర్ నాయకులతో, అనుబంధ సంఘాలతో, యువజనాలతో సన్నిహితంగా సమన్వయాన్ని పెంచుతోంది. నియోజకవర్గం మొత్తం మీద అధిక శాతం స్థానాలను గెలుచుకోవడమే లక్ష్యంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ దూకుడు పెంచారు. ప్రత్యేకంగా, జెడ్పీ చైర్మన్ స్థానాన్ని ఎల్లారెడ్డి నియోజకవర్గం నుండే కైవసం చేయాలన్న దృక్పథంతో నియోజకవర్గ స్థాయిలో భారీ స్థాయిలో పార్టీ శక్తిని సమీకరిస్తున్నారు.

**అభివృద్ధి ఆధారంగా బలమైన ప్రచారం – ప్రతి ఓటుకూ పనుల ఆధారం**

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గత రెండేళ్లలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీకి ప్రచార ఆయుధంగా మారాయి. ముఖ్యంగా: ₹70 కోట్లతో ఎల్లారెడ్డిలో నిర్మాణంలో ఉన్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ATC), ₹200 కోట్లతో ప్రతిష్టాత్మక యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్, మినీ ట్యాంక్ బండ్, అర్బన్ పార్క్, స్మశానవాటిక నిర్మాణాలు, 100 పడకల హాస్పిటల్ నిర్మాణం వేగవంతంగా కొనసాగుతోందం, ₹35 కోట్లతో అమృత్ 2.0 ద్వారా 50 ఏళ్ల తాగునీటి అవసరాలకు శాశ్వత పరిష్కారం, 3500 పైగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, ఎల్.ఓ.సి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారుల ఇళ్ల వరకు స్వయంగా చేరవేత, కాళేశ్వరం 22వ ప్యాకేజీ పునఃప్రారంభానికి రూ.23 కోట్లు మంజూరు, ఇవి కేవలం సంకేతాలు కాదు... ప్రజల జీవితాల్లో మార్పు తేవడం లక్ష్యంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ చేసిన సంకల్పాల ఫలితాలు.

**స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ విజయమే ఖాయం – బీజేపీ, బీఆర్ఎస్ నామమాత్ర ప్రత్యర్థులు**

ప్రజల హృదయాలను గెలుచుకున్న అభివృద్ధి నాయకత్వానికి ప్రత్యర్థి లేదని కాంగ్రెస్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఈ నియోజకవర్గంలో రాజకీయంగా అస్తిత్వం కోల్పోయినవే అని స్థానిక నాయకులు విమర్శిస్తున్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల అనేక పనులు మధ్యలో ఆగిపోయినప్పుడు, మదన్ మోహన్ నాయకత్వంలో వాటికి ప్రాణం పోసి, ప్రజలకు ప్రయోజనం చేకూరేలా చేశారు.

**ఒక్క రూపాయి జీతం – కోట్ల విలువైన అభివృద్ధి**

ఎమ్మెల్యేగా ఒక్క రూపాయి మాత్రమే జీతంగా తీసుకుంటూ, మిగతా మొత్తాన్ని ప్రజా సంక్షేమానికి వినియోగించడమే మదన్ మోహన్ విలక్షణత. ప్రజల దీవెనలే తన బలమని, అభివృద్ధే తన ఆయుధమని నమ్మే ఆయన నిస్వార్థతకు నియోజకవర్గం నడిచే మార్గం చూపుతోందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

## ప్రజా సమస్యల పరిష్కారానికే తన మొదటి ప్రాధాన్యత

**చట్టం, సికింద్రాబాద్:** ప్రజా సమస్యల పరిష్కారానికే మొదటి ప్రాధాన్యత ఇస్తానని మాజీమంత్రి, సనత్ నగర్ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం పద్మారావు నగర్ లో పర్యటించి రూ.96 లక్షల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. హమాలీబస్తీలో బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాల వద్ద పూలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం రూ. 9 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.తమ బస్తీలోని టాయిలెట్స్ శిథిలావస్థలో ఉన్నాయని, నూతన టాయిలెట్స్ నిర్మించాలని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే ను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే నూతన టాయిలెట్స్ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సాయిబాబా టెంపుల్ లైన్ లో రూ.55 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. బాపూజీ నగర్ స్మశాన వాటిక లో రూ.32 లక్షలతో చేపట్టనున్న టాయిలెట్స్ నిర్మాణం,సీసీ ఫ్లోరింగ్, గదుల నిర్మాణం వంటి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు.



## ఢిల్లీ పాలకులకు సెగ తగిలేలా రైల్‌రోకో

**మెదక్ బీసీ గర్జనలో కల్వకుంట్ల కవిత హెచ్చరిక!**

**చట్టం నిజామాబాద్ :** తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఆధ్వర్యంలో మెదక్‌లో జరిగిన బీసీ రౌండ్ టేబుల్ సమావేశం బీసీల హక్కుల పోరులో ఒక కీలక మలుపు తిరిగింది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన ప్రసంగంతో బీసీల్లో నూతన ఉత్తేజాన్ని నింపారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించడంలో జాప్యం చేస్తుండడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జూలై 17న రాష్ట్ర వ్యాప్తంగా రైల్ రోకో కార్యక్రమాన్ని నిర్వహిస్తామని కవిత ప్రకటించడంతో సమావేశం ఒక్కసారిగా ఉద్వేగభరితమైంది. ఇది రాజకీయ వేదిక కాదు... ఇది మన హక్కుల కోసం పోరాటం. మన సమాజంలో 56 శాతం జనాభాకు సంబంధించిన హక్కుల కోసం మనం పోరాడుతుంటే, అవి మానవ హక్కులు కావా? అని కవిత ప్రశ్నించారు. బీసీ విద్యార్థులు, మహిళలు ఈ ఉద్యమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. ఢిల్లీ పాలకులకు తెలంగాణ బీసీల పౌరుషాన్ని రుచి చూపిస్తామని కవిత హెచ్చరించారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలు జరగనివ్వబోమని ఆమె స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా దాటవేస్తోందని ఆమె ఆరోపించారు. మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావుపై కూడా కవిత తీవ్రంగా విరుచుకుపడ్డారు. బీసీ బిల్లు గురించి ఆయన ఒక్క రోజు కూడా మాట్లాడలేదని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీ బిల్లును ఎందుకు ఆమోదించడం లేదని రఘునందన్ రావును నిలదీయాలని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. కులగణన వివరాలను గ్రామ పంచాయతీల వారీగా ప్రకటించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి బీసీ నాయకులను కొందరు బెదిరించారని కవిత ఆరోపించారు. దీనిని బట్టి వారు ఎంత భయపడుతున్నారో అర్థమవుతోందని ఆమె అన్నారు. సరైన సమయంలో తెలంగాణ జాగృతి స్పందించడం వల్లే అసెంబ్లీలో మూడు బీసీ బిల్లులు వచ్చాయని ఆమె గుర్తు చేశారు.




## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి
## హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్



**చట్టం, హనుమకొండ:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. మంగళవారం హసన్ పర్తి మండలం పెంబర్తి గ్రామంలో పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులు స్లాబ్ నిర్మాణాలు, రూఫ్ లెవెల్, బేస్మెంట్ లెవెల్ వరకు చేరుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు జిల్లా కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేవారు.

**భూభారతి రెవెన్యూ సదస్సులు**

భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమలు చేస్తుందని, భూ సమస్యలున్నవారు రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. మంగళవారం హసన్ పర్తి మండలం సూదన్ పల్లి ప్రభుత్వ పాఠశాల ఆవరణలో రెవెన్యూ అధికారులు భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సదస్సులో పాల్గొన్న రైతులు, స్థానికులతో కలెక్టర్ భూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**చిన్నారులకు అక్షరాభాస్యం**

3 నుంచి 5 ఏళ్ల లోపు పిల్లలందరినీ తల్లిదండ్రులు దగ్గరలోని అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. మంగళవారం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి జయంతి అధ్యక్షతన 49వ డివిజన్ జులైవాడ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన అమ్మ మాట అంగన్వాడి బాట ముగింపు కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చిన్నారుల చేత అక్షరభాస్యం చేయించారు. జిల్లా సంక్షేమ అధికారి జె.జయంతి స్థానిక 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ హనుమకొండ సిడిపిఓ ఎం విశ్వజ, సూపర్వైజర్స్ వి రాజలక్ష్మి , ఎం జ్యోతి, పోషణ అభియాన్ కోఆర్డినేటర్ డి. ప్రీతి, డిహెచ్ ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ డి కళ్యాణి అండ్ స్టాఫ్, సఖి అడ్మిన్ హైమావతి, సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు ఎం ప్రసన్న, రమాతార , అంగన్వాడి హెల్పర్లు, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు, అంగన్వాడి లబ్ధిదారులు పాల్గొన్నారు.

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## పర్వతాపూర్‌లో భూభారతి కార్యక్రమం



**చట్టం రామాయంపేట :** రామాయంపేట మండలం పర్వతాపూర్ గ్రామంలో రెవెన్యూ భూభారతి సదస్సు నిర్వహించారు. సదస్సులో భాగంగా గ్రామస్తుల నుండి పలు దరఖాస్తులు తీసుకున్నారు. వాటిలో కొన్ని భూ సమస్యలు ఫారెస్ట్ తో ముడిపడి ఉన్నాయి. అదనపు కలెక్టర్ కలగజేసుకొని రైతులు ఆందోళన చెందవద్దని భరోసాతో ఉండమని చెప్పారు. 45 రోజుల్లో సమస్యను తీరుస్తానని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రజనీకుమారి, ఆర్ఐ మహమ్మద్ గౌస్, ఆర్ ఐ గోపి, కార్తీక్, రోజా, రికార్డ్ అసిస్టెంట్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ



**చట్టం రామాయంపేట :** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పట్టణంలోని రెండో వార్డు కోమటిపల్లిలో 10 ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసినారు. నాయకులు చౌదరి సుప్రభాత్ రావు, ఏసు గారి రమేష్ రెడ్డి, దేమే యాదగిరి, చిలుక గంగాధర్, అల్లడి వెంకటి చింతల స్వామి, అధికారులు హౌసింగ్ ఏఈ హరిత, రెండో వార్డు అధికారి ఎన్ శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు సంఘం నాంపల్లి, నెహ్రూ, సౌమ్య, రొయ్యల యాదగిరి, మున్సిపల్ వార్డు అధికారులు శరత్, వెంకటస్వామి, ఎల్లయ్య, శ్రీకాంత్, ఇందిరమ్మ లబ్ధిదారులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ ఆర్మీ జవాన్ కు ఘనంగా సన్మానం



**చట్టం, శివ్వంపేట :** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇటీవల ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని స్వగ్రామానికి వచ్చిన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పెద్ద గొట్టిముక్కల గ్రామానికి చెందిన సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి కి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆర్మీ జవాన్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తాను ఈ గ్రామంలో పుట్టి దేశ రక్షణ కోసం ఆర్మీ సైన్యంలో చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ లో తాను పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా నని ఆయన అన్నారు. నేటి యువత కూడా పట్టుదలతో ముందుకు వెళ్లే అనుకున్నది తప్పకుండా సాధిస్తారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొన్న ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని అమరులైన వీర జవాన్లకు ఆర్మీ జవాన్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఆధ్వర్యంలో గ్రామస్తులు యువకులు, విద్యార్థులు నివాళులర్పించడం జరిగింది. భారత్ మాతాకీ జై, వందేమాతరం అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డికి ఘనంగా సన్మానం



**చట్టం, శివ్వంపేట :** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డిని హైదరాబాద్ నగరంలోని ఆయన నివాసంలో ఆయనను కలిసిన నియోజకవర్గంలోని పలు మండలాలు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. మదన్ రెడ్డి ని కలిసిన వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, మాజీ ఎంపీపీ సావిత్రి రెడ్డి, మాది జెడ్పీటీసీ సభ్యులు శేష సాయి రెడ్డి, కమలా పూల్ సింగ్, కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, చిన్నంరెడ్డి, చిలుముల విక్రం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, ప్రముఖ సంఘ సేవకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి గంగాధర్, జంగం వెంకటేష్, బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్. కొడకంచి శ్రీనివాస్ గౌడ్, మంతూరి రమేష్ గౌడ్, ఉష గౌని శంకర్ గౌడ్, కుమ్మరి నాగరాజు, బండారి సాయి కిరణ్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాల పిల్లలకు బుక్కులు, పేన్నులు పంపిణీ



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మేట్ పల్లి మండలం చౌలమాద్ది గ్రామ పాఠశాలలో తుల గంగవ్వ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పిల్లలకు బుక్కులు,పెన్నుల పంపిని చేసిన ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ న్యాయవాది తుల రాజేందర్ కుమార్, గ్రామ కార్యదర్శి రవి, యువ నాయకులు వాసాల వినయ్, సుద్దాల శ్రీను, ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్, సార్ మరియు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



**చట్టం, శివ్వంపేట :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూభారతి కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులలో దరఖాస్తుదారులు వారి భూ సమస్యలను పరిశీలించుకోవాల్సిన అవసరం ఉందని నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సును ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మహిపాల్ భూభారతి కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది తీసుకున్న దరఖాస్తులను పరిశీలించి విధివిధానాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు కూడా కార్యక్రమంలో తప్పకుండా పరిష్కారం అవుతాయని ఆర్డీవో మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ అన్నారు. శివ్వంపేట మండలంలోని ఆయా గ్రామాల్లో జరుగుతున్న రెవెన్యూ సంస్థల గురించి డిప్యూటీ తహసిల్దార్ షఫీ యుద్దీన్ ను అడిగి తెలుసుకుని భూ సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటివరకు ధరణి కార్యక్రమంలో పరిష్కారం గాని భూ సమస్యలు ప్రస్తుతం భూభారతి కార్యక్రమం లో పరిష్కారం తప్పకుండా అవుతాయని ఆయన సూచించారు. సదస్సులను గ్రామాల్లోని ప్రజలు సద్విని చేసుకొని రెవిన్యూ పరమైన వారి సమస్యలు ఉంటే పరిష్కరించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ షఫీ యుద్దీన్. రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట_ అంగన్వాడి బడిబాట



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం ఐలాపూర్ అంగన్వాడి కేంద్రాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఇంటింటికి బడిబాట కార్యక్రమం నిర్వహించి మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలను బడిలో చేర్పించాలని చెప్పడం జరిగింది అలాగే మీటింగ్ నిర్వహించి ప్రీ స్కూల్ బుక్స్ టైం టేబుల్ పాఠ్యాంశాలు, ప్రీ స్కూల్ కార్యకలపాల గురించి అవగాహన కల్పించి సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ హైమది బేగం, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## టెస్ట్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్ వితరణ

**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం నాగులపేట గ్రామ ఉన్నత పాఠశాలలో తేది:12/06/2025 నుండి టెస్ట్ బుక్స్ నోట్ బుక్స్, స్కూల్ యూనిపామ్స్ పంపిణి చేయడం జరిగింది. సభ్యులు మాట్లాడుతూ రోజు రోజుకు కొత్తగా అడ్మిషన్లు శరవేగంగా జరుగుతున్నవి ప్రభుత్వ పాఠశాలల్లోనే సుశిక్షతులైన, నాన్యమైన చదువు బోధించే ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. పిల్లలా ఉజ్వలా భవిష్యత్ కొరకై ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్పించండి అని తల్లితండ్రులను కోరారు. అందులో భాగంగా ప్రధానోపాధ్యాయులు, విద్యా అభివృద్ధి కమిటీ సభ్యులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కుభీర్ లో పడకేసిన పారిశుధ్యం..!

- విధులకు హాజరుకాని పారిశుద్ధ్య కార్మికులు
- పేరుకుపోతున్న చెత్త కుప్పలు
- ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టని అధికారులు
- అధికారుల పనితీరుపై మండిపడుతున్న స్థానికులు



**చట్టం, కుబీర్ :** నిర్మల్ జిల్లా కుబీర్ మండల కేంద్రమైన మేజర్ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. మురికి కాలువలు శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. కాలనీలలో చెత్త కుప్పలు పేరుకుపోయి కంపు కొడుతున్నాయి. ఏ కాలనీలో చూసిన చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. పంచాయతీ కార్మికులు విధులకు హాజరు కాకపోవడంతో కుబీర్ లో పారిశుద్ధం పడకేసింది. ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాల్సిన అధికారులు తమకేమీ అన్నట్లు వ్యవహరిస్తున్న తీరు పలు విమర్శలకు తావిస్తోంది.

**పేరుకుపోయిన చెత్త కుప్పలు**

కుబీర్ మేజర్ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. ఏ కాలనీలో చూసిన చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయి. ఊరికి కాలువలు చెత్తతో నిండిపోయి కంపు కొడుతున్నాయి. ఈగలు, దోమలు వృద్ధి చెంది రాత్రిపూట కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టని అధికారులు**

పరిశుద్ధ కార్మికులు విధులకు హాజరు కాకపోవడంతో అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడం లేదు. దీంతో గ్రామంలో పారిశుద్ధ సమస్య తీవ్రంగా మారింది. గత వారం రోజుల నుండి పరిశుద్ధ కార్మికులు జీతాలు రావడం లేదు అని విధులకు హాజరు కావడం లేదు. గ్రామంలో పరిశుద్ధ పనులు నిలిచిపోవడంతో గ్రామం కంపు కొడుతోంది. ఏక్కడ పడితే అక్కడ చెత్త కుప్పలు పేరుకు పోతున్నాయి. ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు మండిపడుతున్నారు. అధికారుల తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**గ్రామపంచాయతీకి రెగ్యులర్ ఈవో లేకపోవడం పెద్ద సమస్యగా మారింది.**

కుబీర్ మేజర్ గ్రామపంచాయతీకి రెగ్యులర్ ఈవో లేకపోవడం పెద్ద సమస్యగా మారింది. రంజని పంచాయతీ సెక్రెటరీ కుబీర్ మేజర్ గ్రామపంచాయతీ బాధ్యతలు అప్పగించడంతో రెండు గ్రామపంచాయతీలకు న్యాయం జరగడంలేదని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఇన్చార్జ్ ఈవో ఒక్కరోజు కూడా గ్రామంలో మా సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదని స్థానికులు మండిపడుతున్నారు. ఏదో చుట్టం చూపుగా రావడం వెళ్లడం జరుగుతోందని విమర్శిస్తున్నారు. వారం రోజుల నుండి పారిశుద్ధ కార్మికులు విధులకు హాజరు కాకుంటే ప్రత్యమ్మయ చర్యలు చేపట్టాల్సిన ఈవో తనకేమి అన్నట్లుగా వ్యవహరిస్తున్న తీరు పలు విమర్శలకు తావిస్తోంది. గ్రామం సమస్యలతో సతమతమవుతుంటే ఈవో ఏం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారుల సైతం కుబీర్ మేజర్ గ్రామపంచాయతీ పై చిన్న చూపు చూస్తున్నారు అన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కుబీర్ మేజర్ గ్రామపంచాయతీలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**జిల్లా అధికారి పని తీరుపై మండిపడుతున్న స్థానికులు**

కుబీర్ మేజర్ గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్మికులు జీతాలు రాకపోవడంతో గత వారం రోజుల నుండి విధులకు హాజరు కావడం లేదు. ఈ విషయం ఉన్నతాధికారుల తెలిసిన పట్టించుకోకపోవడం గమనార్హం. వారం రోజుల నుండి గ్రామంలో పారిశుద్ధ పనులు జరగక గ్రామం అపరిశుభ్రంగా మారి స్థానికులు రోగాల పాలవుతున్నా జిల్లా అధికారి మాత్రం నాకేమీ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని పలువురు మండిపడుతున్నారు. డిపిఓ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఒక్కసారి కూడా కుభీర్ మేజర్ గ్రామ పంచాయతీని తనిఖీ చేసిన దాఖలాలు లేవు, ఇప్పటికైనా.. అధికారులు స్పందించి గ్రామ సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

## ఎల్.ఆర్.ఎస్ గడువుకు మరోసారి ఊపిరి

- 25% రాయితీతో ప్రభుత్వ ఖజానా నింపే యోచన!



**చట్టం హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో అక్రమ నిర్మాణాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్.ఆర్.ఎస్) గడువును ఈ నెల 30 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. అంతేకాదు, ఫీజు చెల్లింపుపై 25 శాతం రాయితీని కూడా ప్రకటించింది. ఈ నిర్ణయం వెనుక ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూర్చుకోవాలనే యోచన స్పష్టంగా కనిపిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఎల్.ఆర్.ఎస్ కోసం సుమారు 25 లక్షల దరఖాస్తులు రావడం విశేషం. అయితే, గడువు సమీపిస్తున్నా ఫీజు చెల్లించిన వారి సంఖ్య మాత్రం ఆశించిన స్థాయిలో లేదు. ఇప్పటివరకు కేవలం 7 లక్షల మంది మాత్రమే తమ దరఖాస్తులను పూర్తి చేశారు. దీని ద్వారా ప్రభుత్వానికి సుమారు రూ. 2 వేల కోట్ల ఆదాయం వచ్చింది. మొత్తం వచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకుంటే, ఎల్.ఆర్.ఎస్ ద్వారా దాదాపు రూ. 10 వేల కోట్ల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే, మిగిలిన దరఖాస్తుదారులు స్పందించే తీరుపైనే ఈ లక్ష్యం ఆధారపడి ఉంది. గతంలో పలుమార్లు గడువు పొడిగించినప్పటికీ, చాలా మంది తమ ప్లాట్లు, లే అవుట్లను క్రమబద్ధీకరించుకోవడానికి ముందుకు రాలేదు. దీనికి ఆర్థిక ఇబ్బందులు ఒక కారణమైతే, పథకంపై ఉన్న సందేహాలు మరొక కారణం. అయితే, ఇప్పుడు ప్రభుత్వం ప్రకటించిన 25 శాతం రాయితీ కొంతమేరకైనా దరఖాస్తుదారులను ఆకర్షిస్తుందని భావిస్తున్నారు. ఈ గడువు పెంపు మరియు రాయితీ నిర్ణయం ప్రభుత్వానికి ఆర్థికంగా ఊరటనిస్తుందని చెప్పవచ్చు. రానున్న బడ్జెట్ లో ఈ నిధులను వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించే అవకాశం ఉంది. మరోవైపు, తమ స్థలాలను క్రమబద్ధీకరించుకోని యజమానులకు భవిష్యత్తులో అనేక ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది. అనధికారిక లే అవుట్లలో మౌలిక సదుపాయాల కల్పన కూడా ప్రభుత్వానికి సవాలుగా మారుతోంది. చివరి అవకాశంగా భావిస్తున్న ఈ గడువును సద్వినియోగం చేసుకుని, అర్హులైన వారందరూ తమ ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తోంది. ఈ ఒక్క నిర్ణయంతో ప్రభుత్వ ఖజానా నిండటమే కాకుండా, వేలాది మంది తమ ఆస్తులకు చట్టబద్ధత కల్పించుకునే అవకాశం లభిస్తుంది. రానున్న రోజుల్లో ఈ పథకానికి ప్రజల నుంచి ఎలాంటి స్పందన వస్తుందో వేచి చూడాలి.

## అధికారుల తీరుపై కలెక్టర్ సాబ్ నారాజ్..



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** జిల్లాలో పండిస్తున్న నాణ్యమైన పంట ఉత్పత్తులను ఎగుమతి చేయాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లో జిల్లాస్థాయి ఎక్స్ పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరిలో జరిగిన మొదటి డీఎల్ఈపీసీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై కలెక్టర్ సమీక్షించారు. మొదటి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో అధికారుల తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో మంచి క్వాలిటీ గల బియ్యం, మొక్కజొన్న, సోయాబీన్ పంటలు పండుతున్నాయన్నారు. వీటిని సరైన రీతిలో మార్కెటింగ్, ఎక్స్ పోర్ట్ చేస్తే జిల్లాకు మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. రైతులకు వ్యాపారులకు మంచి లాభాలు వస్తాయని చెప్పారు. జిల్లా పరిశ్రమల శాఖ అధికారుల సలహాలు తీసుకొని జిల్లాలోని వ్యాపారులు, మిల్లర్లు హైదరాబాద్లోని కామర్స్ అండ్ ఎక్స్ పోర్ట్ శాఖ వారితో సంప్రదించి క్వాలిటీ గల రైస్, మొక్కజొన్నలు, సోయాబీన్ ఎక్స్ పోర్ట్ చేయాలని సూచించారు. జిల్లా నుంచి నాణ్యమైన ఉత్పత్తులు ఎగుమతి అయ్యేలా పరిశ్రమల శాఖ అధికారులు పర్యవేక్షించాలని జీఎండీ ఐసీ లాలు నాయక్ ను ఆదేశించారు. జిల్లాలో మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడంలో భాగంగా జిల్లా మహిళా సమాఖ్య ద్వారా ఒక రైస్ మిల్లు, ఒక పెట్రోల్ పంపును ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో కేంద్ర ప్రభుత్వ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ శైలజ, ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ రాజేష్ నాయక్, డీఆర్డీవో సురేందర్, జిల్లా వ్యవసాయాధికారి తిరుమల ప్రసాద్, ఎల్డీఎం చంద్రశేఖర్, జిల్లా మార్కెటింగ్ అధికారి రమణ పాల్గొన్నారు.

## నూతన లోగో ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ...




**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** కామారెడ్డి జిల్లా పోలీసు శాఖ కొత్త లోగో తమ పనీతిరుని ప్రతిబింబిస్తుందని ఎస్పీ రాజేష్ చంద్ర అన్నారు. జిల్లా పోలీసు శాఖలో మార్పు కోసం ప్రయత్నిస్తున్న ఎస్పీ నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. మంగళవారం జిల్లా పోలీసు శాఖకు సంబంధించిన కొత్త లోగోను ఆవిష్కరించారు. కొత్త లోగోపై అనే క్యాప్షన్ను జోడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసు శాఖలో భయానికి తావులేదని, అజాగ్రత్తకు అవకాశమే లేదన్నారు.ఇందులో ప్రతిబింబించే నినాదం జిల్లా పోలీసుల నిబద్ధతను, కమిట్మెంట్ను స్పష్టంగా వ్యక్తపరుస్తోందని తెలిపారు. ఈ లోగో కేవలం పోలీసుల గుర్తింపు మాత్రమే కాదని, కామారెడ్డి పోలీస్ శాఖ నిబద్ధత, ప్రజలపై బాధ్యతా భావం, న్యాయబద్ధమైన విధానాలను ప్రతిబింబిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి, కామారెడ్డి సబ్ డివిజనల్ ఏఎస్పీ చైతన్య రెడ్డి ఎల్లారెడ్డి, బాన్సువాడ డీఎస్పీలు శ్రీనివాస్ రావు, విఠల్ రెడ్డి, ఎస్బీ ఇన్స్పెక్టర్ తిరుపతయ్య, సీఐలు రామన్, సంపత్ కుమార్ ,రవీందర్ నాయక్, ఎస్సైలు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన టీపీసీసీ నేత..



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** టీపీసీసీ జనరల్ సెక్రెటరీగా నియామకమైన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి వరుసగా పార్టీ సీనియర్ నేతలను కలుస్తున్నారు. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన చంద్రశేఖర్ రెడ్డి దంపతులు మంగళవారం జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి సీతక్క సూచించినట్లు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. కామారెడ్డి అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ గడ్డం ఇందుప్రియ, మాజీ కౌన్సిలర్ జూలూరి సుధాకర్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటాం. వినయ్ కుమార్ రెడ్డి



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని కోటార్మూర్ లో గల 63వ జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న నిజాంసాగర్ డిస్ట్రిబ్యూషన్ కాలువ నెంబర్ 82/2/1/1 చెందిన ప్రభుత్వ స్థలం ఒక ఎకరం 30 గుంటల భూమిని 12వ తారీఖున, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సర్వే చేసి, కెనాల్ భూమికి హద్దులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి. ఎన్నో సంవత్సరాల నుండి ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని, కలెక్టర్ దృష్టికి పలు మార్లు తీసుకొని వెళ్లడం జరిగిందన్నారు. ఈమధ్య కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు, రెవిన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు సర్వే చేసి, హద్దులు నిర్ణయించి, స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఆ స్థలంలో ఉన్న నిర్మాణాలు తొలగించడానికి మంగళవారం రోజు, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు మున్సిపల్ అధికారుల సహాయంతో తొలగించాలని చెప్పడం జరిగిందన్నారు. నిర్మాణాల కూల్చివేత అనంతరం ప్రభుత్వ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా, కంచె ఏర్పాటు చేయించే ప్రయత్నం చేస్తామన్నారు. అవసరమైతే మున్సిపల్ శాఖకు ప్రభుత్వ స్థలాన్ని అప్పగించి ఇతర ప్రభుత్వ అవసరాలకు వినియోగించుకునే విధంగా ప్రణాళికలు రూపొందించే విధంగా ప్రయత్నం చేస్తున్నాము అన్నారు.

## టీపీసీసీ అధ్యక్షున్ని కలిసిన ఆర్మూర్ నాయకులు



**చట్టం ఆర్మూర్:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రథ సారధి టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ని మర్యాద పూర్వకంగా హైదరాబాద్ లోని తన నివాసంలో కలిసిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, నిజామాబాద్ మాజి గ్రంథాలయ చైర్మన్ మార చంద్ర మోహన్, ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్న రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్, శ్రీను,

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ఎదుట వాంగ్మూలం ఇవ్వడానికి హాజరైన మహేష్ కుమార్ గౌడ్



**చట్టం ఆర్మూర్:** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో జూబ్లీహిల్స్ పీఎస్ కు చేరుకున్న టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఆయన వెంట ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ఎదుట వాంగ్మూలం ఇవ్వనున్న మహేష్ కుమార్ గౌడ్. జూబ్లిహిల్స్ పీఎస్ ముందు కాంగ్రెస్ కార్యకర్తల హడావిడి. జూబ్లీహిల్స్ పిఎస్ సిట్ కార్యాలయం చేరుకున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు. జూబ్లీహిల్స్ పిఎస్ లోనికి వెళ్లేందుకు యత్నించిన కాంగ్రెస్ కార్యకర్తలను అడ్డుకుని బయటికి పంపించి వేసిన పోలీసులు.

## వనపర్తి జిల్లా ఎస్పీ గిరిధర్‌కు తలంబ్రాలు అందజేసిన రామకోటి సంస్థ



**చట్టం ప్రతినిధి, సిద్దిపేట (దుబ్బాక) :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవాసంస్థ వారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భద్రాచల దేవస్థాన ముత్యాల తలంబ్రాలు పంపిణి చేస్తున్నామని సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు తెలియజేశారు. మంగళవారం నాడు వనపర్తి జిల్లా ఎస్పీ గిరిధర్ కు భద్రాచల ముత్యాల తలంబ్రాలు, స్వామి వారి శేషవస్త్రాలు సంస్థ ప్రతినిధులు పూరి సురేష్ శెట్టి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గిరిధర్ గామాట్లాడుతూ భద్రాచల తలంబ్రాలు మాకు అందడం ఎంతో అదృష్టం అన్నారు. అక్కడ ఉన్న పోలీస్ శాఖ సిబ్బంది అందరికి తలంబ్రాలు అందజేశారు.

## ఐజేయు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు బాలే శివ ప్రసాద్‌ను సన్మానించిన డాక్టర్.యు కుమార్



**చట్టం పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి జిల్లాలో ఇటీవల జరిగిన జర్నలిస్టుల యూనియన్ ఎన్నికల్లో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షుడు బాలే శివప్రసాద్ ను మంగళవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ప్రైవేట్ ప్రాక్టీషనర్ డాక్టర్ యు.కుమార్ శివప్రసాద్ కు షాలువ కప్పి ఘనంగా సత్కరించారు. వీరి వెంట తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం మల్లేష్, నాయకులు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## వికారాబాద్ జిల్లాలో జూనియర్ డాక్టర్ల నిరవధిక సమ్మె




**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** మహావీర్ మెడికల్ కాలేజీకి సంబంధించిన జనరల్ హాస్పిటల్ జూనియర్ డాక్టర్లు ఇంటెన్సిప్ సమయంలో వారికి రావలసిన స్థయి ఫండ్ ఇవ్వట్లేదని విధులు బహిష్కరించి నిరవధిక సమ్మెను ప్రారంభించి మంగళవారం రెండవ రోజుకు చేరింది. వికారాబాద్ జిల్లా మారుమూల ప్రాంతం నుండి అనేకమంది పేషెంట్స్ హైదరాబాద్ కు వెళ్లలేని పరిస్థితిలో చికిత్స నిమిత్తమై వికారాబాద్ లో గల వివిధ మెడికల్ కాలేజీల జనరల్ హాస్పిటల్ లో చికిత్స పొందడం జరుగుతుంది. అయితే ఈ జూనియర్ డాక్టర్ సమ్మె వల్ల రోగులకు చాలా ఇబ్బంది పరిస్థితి నెలకొన్న సందర్భం ఈ విషయాన్ని సంబంధిత జిల్లా వైద్య అధికారైన డి ఎం అండ్ హెచ్ ఓ కి విన్నపించగా మహావీర్ మెడికల్ కాలేజీ సంబంధించిన యాజమాన్యానికి ఆదేశాలు ఇవ్వమని వారికి విన్నపించిన ఉపయోగకరం లేదు ఇదే విషయమై సంబంధిత మహావీర్ మెడికల్ కాలేజీ డీన్ కి విన్నవించిన ఉపయోగం లేదు కావున సంబంధిత శాఖ మంత్రి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జూనియర్ డాక్టర్స్ కి ఇంటెన్సిప్ పీరియడ్లో రావలసిన స్థయి ఫండ్ ను అందజేసి వారికి న్యాయం చేసి విధులలో చేరేటట్లు చేయాల్సిందిగా ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తుంది.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# మాదకత ద్రవ్యాల పై ఉక్కు పాదం మోపాలి

- ఎన్డిపి కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి
- తెలంగాణ రాష్ట్ర డీజీపీ డా. జితేందర్




**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర డీజీపీ డా. జితేందర్, జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు కార్యాలయ ప్రాంగణంలో మొక్కను నాటారు. అనంతరం, మల్టీ జోన్ - 2 ఐజీపీ వి. సత్యానారాయణ, ఐపీఎస్, చార్మినార్ జోన్ డీఐజీ తస్పీర్ ఇక్బాల్, ఐపీఎస్, జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్, మరియు జిల్లాలోని అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లతో కలిసి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీజీపీ గారు మాట్లాడుతూ, శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులపై (Long Pending UI cases) ప్రత్యేక దృష్టి సారించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. తరచుగా నేరాలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై రికార్డులు పక్కాగా నమోదు చేసి, వారి నేర చరిత్రను బట్టి రౌడీ షీట్, సస్పెక్ట్ షీట్ తెరవాలని లేదా పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రోయాక్టివ్ పోలీసింగ్‌ను పటిష్టంగా అమలు చేయడం ద్వారా నేరాలు జరగకముందే అడ్డుకట్ట వేయాలని సూచించారు. అదేవిధంగా, పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన దొంగతనం కేసులను త్వరితగతిన ఛేదించాలని ఆదేశించారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలని డీజీపీ నొక్కి చెప్పారు. జిల్లాలో NDPS కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు రాష్ట్రంలో లేకుండా నిర్మూలించాలని అన్నారు. సరిహద్దు పోలీస్ స్టేషన్ల అధికారులు మత్తు పదార్థాల రవాణాపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని, పోలీస్ స్టేషన్ల పరిధిలో నిరంతరం దాడులు నిర్వహించి మత్తు పదార్థాలను పూర్తిగా అరికట్టాలని తెలిపారు. ప్రభుత్వ పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలించి వ్యాపారం చేసే వారిని, ఇసుక మాఫియాను, మట్కా, గేమింగ్ వంటి జూదాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని, రాత్రి వేళల్లో వాహన తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. మహిళలు, ఎస్సీ/ఎస్టీ వర్గాల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని డీజీపీ స్పష్టం చేశారు. మహిళలపై నేరాలు, పోక్సో (POSCO) చట్టం కింద నమోదైన కేసులు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల సమాచారాన్ని వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేసి, పకడ్బందీ దర్యాప్తు ద్వారా నిందితులకు కఠిన శిక్ష పడేలా చూడాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని హాట్ స్పాట్లను గుర్తించి ఆర్‌టిఏ, రెవెన్యూ, ఆర్&బి, ఇతర అధికారులతో కలిసి రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని, "మనకు ఒక ప్రమాదం కేవలం ఒక సంఖ్య మాత్రమే కావచ్చు, కానీ దాని వల్ల ఒక కుటుంబం పెద్ద దిక్కును కోల్పోతుంది" అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నేరాల నియంత్రణలో సీసీటీవీల ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా ప్రజలను చైతన్యపరచాలని, ఇప్పటికే ఉన్నవి పనిచేసేలా చూసి, మరమ్మతులుంటే వెంటనే పూర్తి చేయించాలని ఆదేశించారు. పోలీసులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పాలని డీజీపీ గారు పేర్కొన్నారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, 'డయల్ 100'కు వచ్చే కాల్స్‌పై తక్షణమే స్పందించాలన్నారు. పోలీస్ స్టేషన్లలోని అన్ని ఫంక్షనల్ వర్టికల్స్‌లో అధికారులు, సిబ్బంది కష్టపడి పనిచేయాలని సూచించారు. తాము చేసిన పనిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తూ, ఎలాంటి పెండింగ్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు,ఫార్మ్ హౌస్ లు , వేకెండ్ లలో జరిగే పార్టీలపైనా ప్రత్యేక నిఘా పెట్టాలని డిజిపి పేర్కొన్నారు. అన్నింటికన్నా ముఖ్యంగా, కేసులలో కన్విక్షన్ (నేర రుజువు) శాతాన్ని గణనీయంగా పెంచడంపై అధికారులు దృష్టి సారించాలని, కేసులలో చార్జ్ షీట్ లను వెంటనే వేయాలని డీజీపీ తెలిపారు. ఈ దిశగా పటిష్టమైన చర్యలు తీసుకోవడం ద్వారా జిల్లాలో శాంతిభద్రతలను కాపాడి, ప్రజలకు మరింత భద్రతను కల్పించాలని, జిల్లాకు, తెలంగాణ రాష్ట్ర పోలీస్ కు మంచి పేరు తీసుకొని రావాలని డిజిపి గారు తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో మల్టీ జోన్ - 2 ఐజీపీ వి. సత్యనారాయణ, ఐపీఎస్, చార్మినార్ జోన్ డీఐజీ తస్పీర్ ఇక్బాల్, ఐపీఎస్, జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, జిల్లాలోని అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, ఇన్స్పెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

## రెండు మాసాలు అరువులకు సదరం సర్టిఫికెట్లు



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** అంగవైకల్యానికి సంబంధించి అర్హులైన ప్రతి ఒక్కరికీ రెండు మాసాల్లోపు ధ్రువీకరణ పత్రాలను అందజేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సదరం/యుడిఐడి శిబిరాల నిర్వహణపై డిఆర్డిఓ, వైద్యశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో అంగవైకల్యంతో కూడిన ప్రతి ఒక్కరికి సదరం, యుడిఐడి శిబిరాల ద్వారా ధ్రువీకరణ పత్రాలు అందజేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో వెయిటింగ్ జాబితాలో వివిధ వైకల్యాలతో కూడిన 689 అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేసేందుకు వీలుగా అధిక శిబిరాలను ఏర్పాటు చేసి ధ్రువీకరణ పత్రాలు అందజేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. క్యాంపులకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి పరీక్షల నిర్వహించి సంబంధిత ధ్రువీకరణ పత్రాలను అందజేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ రాంచంద్రయ్య, కొడంగల్, వికారాబాద్ వైద్య కళాశాలల ప్రిన్సిప పద్మ, మల్లికార్జున్, డీపీఎం నర్సింలు, ఏపిఎం కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న బీఆర్ఎస్ యువ నాయకులు మల్కాపురం చైతన్య కిరణ్



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ బీఆర్ఎస్ యువనాయకులు అడ్వకేట్ మల్కాపురం చైతన్య కిరణ్ మానవత్వం చాటుకున్నారు. పరిగి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే నాగేంద్రప్ప అనే కానిస్టేబుల్ పరిగి వెళ్తుండగా ప్రమాదవశాత్తూ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. అప్పుడే వికారాబాద్ నుంచి పరిగి వెళుతున్న వికారాబాద్ బీఆర్ఎస్ యువ నాయకులు మల్కాపురం చైతన్య కిరణ్ మార్గమధ్యలో వారిని చూసి వెంటనే స్పందించి ప్రథమ చికిత్స చేయించి పోలీసు వారికి అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఆ తదుపరి అంబులెన్స్ వచ్చే వరకు అక్కడే ఉండి మెరుగైన చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు.

## రైతుల ఖాతాలలో వానాకాలం పంట పెట్టుబడి సాయం జమ

**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వ్యవసాయాన్ని పండుగలా మారుస్తూ, రైతులకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన వికారాబాద్ జిల్లాలోని అందరు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తోందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. వానాకాలం 2025 సీజన్ కు సంబంధించి పంట పెట్టుబడి సాయం క్రింద జిల్లాలో 3,18,447 మంది రైతులకు రూ. 384.4 కోట్ల నిధులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమ చేస్తోందని అన్నారు. రైతుల బ్యాంకు ఖాతా వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ఇప్పటికే రైతు భరోసా పోర్టల్ లో నమోదు చేశారని అన్నారు. ఈ వివరాలకు అనుగుణంగా మంగళవారం సాయంత్రం వరకు జిల్లాలోని 205361 మంది రైతుల ఖాతాలలో రూ. 163.6 కోట్ల నిధులు ఇప్పటికే జమ అయ్యాయని కలెక్టర్ వివరించారు. పెట్టుబడి సాయం ప్రారంభించి ఈ రోజు వరకు మూడు ఎకరాల లోపు వ్యవసాయ భూమి కలిగిన జిల్లాలోని రైతుల ఖాతాలలో ఎకరాకు పంట పెట్టుబడి సాయం నిధులను ప్రభుత్వం వారి ఖాతాలలో జమ చేసిందని తెలిపారు. తాజాగా మంగళవారం మూడెకరాల వరకు సాగు భూమి ఉన్న 205361 మంది రైతుల ఖాతాలలో రూ. 163.6 కోట్ల నిధులు జమ చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. మిగతా రైతులకు పంట పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం రైతు భరోసా నిధులను వారి వారి ఖాతాలలో జమ చేయనుందని తెలిపారు. పెట్టుబడి భారం తగ్గించి, వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు రైతు భరోసా ఉపయుక్తంగా నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. వానాకాలం సాగు ప్రారంభానికి ముందే ప్రభుత్వం రైతు భరోసా నిధులు అందించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

## రోల్ కాల్ నిర్వహించిన నవీపేట్ ఎస్ఐ వినయ్



**చట్టం నవీపేట్:** నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు నవీపేట్ మండలంలోని రాంపూర్ లో నవీపేట్ ఎస్సై వినయ్ మంగళవారంరోల్ కాల్ నిర్వహించారు. ఈ సందర్భంగా నవీపేట ఎస్సై వినయ్ మాట్లాడుతు ఊరిలో ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని కోరారు. అలాగే సిపి సాయి చైతన్యఆదేశాల మేరకు విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను కూడా పటిష్టం చేయడానికి ప్రతి ఒక్క గ్రామానికి విలేజ్ పోలీస్ ఆఫీసర్ ని అపాయింట్ చేయడం జరిగింది అని అన్నారు. ఎవరు కూడా ఏదైనా ఆపదలో ఉంటే పోలీస్ స్టేషన్ కి రావడానికి భయపడకుండా ఉండాలని ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదు అని అన్నారు. ఇప్పటినుండి ప్రతిరోజు ఉదయం మరియు సాయంత్రం డైలీ రెండు గ్రామాలు పోలీసులు విజిట్ చేయడం జరుగుతుందిఅని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వినయ్, ఏఎస్ఐ మోహన్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు నష్టపరిహారం పంపిణీ



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** వేములవాడ పట్టణంలో రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు నష్ట పరిహారం చెక్కులు పంపిణీ చేశారు. వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జి నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ చేపట్టనున్న సందర్భంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు జిల్లా సమీకృత కార్యాలయల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వేములవాడ ఆర్డీవో రాధాబాయి చెక్కులు పంపిణీ చేశారు. ఇప్పటిదాకా వేములవాడలోని 150 మందికి చెక్కులు అందజేసినట్లు ఆర్డీవో తెలిపారు. వేములవాడలోని ఇంకా చాలా మంది నష్టపరిహారం చెక్కులు తీసుకునేందుకు సుముఖంగా ఉన్నారని, వారికి అందజేస్తామని ఆర్డీవో చెప్పారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జొన్నల పైకం కోసం రైతన్నల ఎదురుచూపు



**చట్టం, నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని రైతన్నలు జొన్న పంట సాగుచేసి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సొసైటీల ద్వారా కొనుగోలు చేసిన జొన్నల డబ్బులు సుమారు రెండు నెలలు కావస్తున్న రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవడంతో, రైతన్నలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. రైతన్నలు పంటలు వేసుకునే సమయం ఆసన్నమయినందున విత్తనాలు, మందు సంచులు కొనుగోలు చేసుకోడానికి రైతుల పండించిన జొన్నలు సొసైటీకి విక్రయించిన డబ్బులు సరైన సమయానికి రైతుల ఖాతాల్లో జమ కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని అన్నారు. దుక్కి దున్నిన ట్రాక్టర్ డబ్బులతో పాటు, విత్తనాలు కొనుగోలు చేసే కేంద్రాల వద్ద డబ్బులుంటే కానీ మందులు, విత్తనాలు ఇవ్వని దుస్థితి చెవిచూడవల్సి వస్తుందాని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు స్పందించి డబ్బులు సత్వరగతిన జమ చేసే దిశగా చొరవ తీసుకోవాలని రైతన్నలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దత్తు రావు, అంజయ్య చారి, చాకలి సాయిలు, గొల్ల పండరీ, వెంకట్ రెడ్డి, కిష్టాన్న, సురేష్, రాములు, గొల్ల శ్రీనివాస్, సురేష్, వెంకట్ రావు, అంజయ్య,మల్లన్న, ప్రకాష్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని హత్య చేసిన కూతురి అరెస్ట్




**చట్టం, నవీపేట్ :** తండ్రిని హత్య చేసిన కూతురిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు నార్తన్ రూరల్ సిఐ శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నవీపేట్ మండలం ధర్మారం(ఎ) గ్రామానికి చెందిన పల్లపు నరసయ్య (54) వడ్డెర పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించేవాడు. మృతుడికి భార్య ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఇద్దరు కూతుళ్లకు పెళ్లిళ్లు అయ్యాయి పెద్ద కూతురైన గంగామణి భర్త గత పది సంవత్సరాల క్రితం చనిపోగా ఇద్దరు పిల్లలతో తల్లి గారి ఇంట్లో ఉంటుంది. చిన్న కూతురు వర్షిని అలియాస్ మమత నిజామాబాద్ జిల్లా తాళ్ల కొత్తపేటలో ఉంటుంది. మృతుడు పల్లపు నరసయ్య నాలుగు నెలల క్రితం రెండో పెళ్లి చేసుకోగా ఆమె సైతం వెళ్లిపోవడంతో తరచూ పెద్ద కూతురు అయిన గంగామణిని లైంగికంగా వేధిస్తూ అసభ్యకరంగా ప్రవర్తించేవాడు. ఈనెల రెండవ తేదీన ఇంట్లో గొడవ జరుగగా తల్లిని కూతురిని కొట్టడంతో వారు నిజామాబాద్ లో వేరే రూమ్ తీసుకుని అక్కడే ఉంటున్నారు. ఈనెల 16వ తేదీన తాళ్ల కొత్తపేటకు చెందిన చిన్న కూతురు వర్షిని అలియాస్ మమత ఇంటికి రాగా తాగిన మైకంలో ఆమెతో లైంగిక కోరిక తీర్చాలంటూ అసభ్యకరంగా ప్రవర్తించడంతో భరించలేక పక్కనే ఉన్న రోకలి దుడ్డుతో తలమీద బలంగా కొట్టడంతో పల్లపు నరసయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి అన్న కొడుకు పల్లపు గంగారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా వర్షిని తండ్రిని హత్య చేసినట్లు దర్యాప్తులో తేలినట్లు పోలీసులు తెలిపారు. హతురాలు వర్షినినిమంగళవారం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు నార్త్ అండ్ రూరల్ సిఐ శ్రీనివాస్, నవీపేట్ ఎస్ ఐ వినయ్ తెలిపారు.

## నూతన ఎస్సైని సన్మానించిన (యు ఎఫ్)ఆర్టిఐ కేశవరావు




**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** ములుగు జిల్లా రామప్ప వెంకటాపురం మండల నూతన ఎస్సైహెచ్, చల్ల రాజు కు, పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సన్మానించిన ,యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ, వెంకటాపురం మండలం కమిటీ సభ్యుడు కేశవరావు, ఎస్సై చల్ల రాజు మాట్లాడుతూఈ సమాచార హక్కు చట్టం ప్రజల చేతులు వజ్రాయుధంగా ఉపయోగపడుతుందని ఆర్టిఐ ఒక నిఘానేత్రం లాంటిదని ఎస్ఐ అన్నారు. కార్యక్రమంలో ఆర్టిఐ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులమని చెప్పి దారి దోపిడికి పాల్పడ్డ ముఠా అరెస్ట్



**చట్టం, మెహిదీపట్నం :** పోలీసులమని చెప్పి ఇద్దరు వ్యక్తుల వద్ద నుంచి డబ్బులు దోచుకుని పారిపోయిన ఐదుగురు నిందితుల ముఠాలోని నలుగురిని టోలిచౌకి పోలీసులు మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ చంద్రమోహన్, టోలిచౌకి ఏసీపీ సయ్యద్ ఫయాజ్, ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయక్, అదనపు ఇన్‌స్పెక్టర్ బాలరాజులతో కలిసి వివరాలను వెల్లడించారు. టోలిచౌకికి చెందిన ఎండీ టౌఫీజ్, షహబాజ్ ఆలం ఈనెల 15వ తేదీ రాత్రి షేక్‌పేట్ పాస్‌పోర్ట్ ఆఫీస్ సమీపంలో నుంచి నడుచుకుంటూ వెళ్తుండగా అయిదుగురు వ్యక్తులు ఆటోలో వచ్చి పోలీసులమని బెదిరించి 5450 రూపాయలను లాక్కొని పారిపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీల ఆధారంగా ఎండీ అబ్దుల్ సల్మాన్, షేక్ ఆసిఫ్, ఎండీ నవాజ్, ఎండీ అబ్దుల్ ఫెరోజ్ లను పట్టుకున్నారు. కాగా, సయ్యద్ ఫజల్ పరారీలో ఉన్నాడు. వీరి వద్ద నుంచి 5450 రూపాయల నగదు, మూడు సెల్ ఫోన్లు ఆటోను స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## యూనిఫామ్స్.. నోట్‌బుక్స్ అందాయా.. బంజారాహిల్స్ సర్కార్ బడిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**చట్టం, బంజారాహిల్స్:** మీకు యూనిఫామ్స్ అందాయా.. నోట్‌బుక్స్ ఇచ్చారా.. అంటూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన అడిగి తెలుసుకున్నారు. శ్రద్ధగా చదువుకుని పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. బంజారాహిల్స్ రోడ్ నెం 7లోని గత ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం జిల్లా కలెక్టర్ హరిచందన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. స్కూల్‌లో విద్యార్థులతో నేరుగా మాట్లాడి ఏవైనా సమస్యలున్నాయా అంటూ ప్రశ్నించారు. యూనిఫామ్స్, నోట్‌బుక్స్ వచ్చాయా.. అంటూ వాకబు చేశారు. అన్ని క్లాసులను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులచేత టెక్స్ట్ బుక్స్ చదివించారు. స్కూల్‌లో ఉపాధ్యాయులు ఎంతమంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, టాయ్‌లెట్స్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిశుభ్రకరమైన వాతావరణం ఉండేలా చూసుకోవాలని అధ్యాపకులను ఆదేశించారు.

## గోదావరిఖనిలో మరో సోలార్ కేంద్రం



**చట్టం, గోదావరిఖని:** గోదావరి ఖనిలో మరో సోలార్ విద్యుత్ కేంద్రం ఏర్పాటు కానున్నది. మూతపడిన 18మెగావాట్ల సింగరేణి థర్మల్ కేంద్రం స్థలంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సింగరేణి సిద్ధపడింది. మరో రెండు మూడు మాసాల్లో సోలార్ కేంద్రం పనులు ప్రారంభంకానున్నాయి. 21 ఎకరాల స్థలంలో 5మెగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను సింగరేణి ఏర్పాటు చేయనున్నది. ఇందుకు సంబంధించిన ప్రాథమిక కార్యాచరణ ప్రారంభమైంది. రూ.30కోట్ల వ్యయం అంచనాలతో ఈ సోలార్ ప్రాజెక్టు నిర్మిస్తున్నారు. సింగరేణి వ్యాప్తంగా ఇప్పటికే 350మెగావాట్ల సోలార్ విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేయగా రామగుండం రీజియన్‌లో కూడా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసేం దుకు నిర్ణయం తీసుకున్నది. ఆర్‌జీ3 పరిధిలో రూ.200 కోట్లతో 50 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ఇప్పటికే సింగ రేణి ఆధ్వర్యంలో ఉంది. రూ.126కోట్లతో 22మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను ఓసీపీ 1 డంప్ యార్డ్‌పై నిర్మిస్తు న్నారు. రూ.150కోట్ల అంచనాలతో మరో 37మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను ఆర్‌జీ3 పరిధిలో నిర్మాణం చేసేం దుకు టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయ్యింది. సింగరేణిలో ఓసీపీ డంప్ యార్డులపై ఖాళీ స్థలాల్లో సోలార్ ప్లాంట్లను నిర్మించేందుకు సింగరేణి ముందుకు సాగుతున్నది. థర్మల్ విద్యుత్ మెగావాట్‌కు రూ.7 నుంచి రూ.8కోట్లు ఖర్చు అవుతుండగా సోలార్ మెగావాట్ విద్యుత్‌కు కేవలం రూ.5కోట్లు మాత్రమే వ్యయం అవుతున్న నేపథ్యంలో సింగరేణి సోలార్ విద్యుత్ వైపు దృష్టి కేంద్రీకరిం చింది. గోదావరిఖనిలో గతంలో ఉన్న 18మెగావాట్ల థర్మల్ స్టేషన్ 6సంవత్సరాల క్రితం మూత పడింది. ఖాళీగా ఉన్న ఈ స్థలంలో 5మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను నిర్మించేందుకు సింగరేణి అన్నీ అనుమతులు పొందింది. నిధుల కేటాయింపు కూడా జరిగింది. పక్కనే ఉన్న ఎన్‌టీపీసీ రాజీవ్ రహదారిని ఆనుకుని 10 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ను నిర్వహిస్తున్నది. సింగరేణి 5మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ కూడా రాజీవ్ రహదారికి పక్కనే ఉండడం గమనార్హం. ఎన్‌టీపీసీ బ్యాలెన్సింగ్ వాటర్ రిజర్వాయర్‌లో 100మెగావాట్ల నీటి మీద తేలియాడే ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ ద్వారా కూడా సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నది. గోదావరిఖని కేం ద్రంగా కేవలం 8కిలోమీటర్ల పరిధిలోనే ఎన్‌టీపీసీ 110మెగావాట్లు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తుండగా సింగరేణి 114మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు సిద్ధపడింది.

**వాతావరణంలో మార్పులకు అవకాశం**

గోదావరిఖనిలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుతో వాతావరణంలో మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉంది. పాత పవర్‌హౌస్ 21ఎకరాల్లో ప్రస్తుతం భారీ వృక్షాలతో పచ్చని వాతావరణం ఉంటుంది. ఈ ప్లాంట్ ఏర్పాటుతో ఈ చెట్లను తొలగించాల్సి ఉంటుంది.

## స్ట్రామ్ వాటర్ పైప్ లైన్లను నాగోల్ మూసీ వరకు పూర్తి చేయాలి: కొత్తపేట కార్పొరేటర్



**చట్టం, ఎల్బీనగర్:** అల్కాపురి కాలనీ స్ట్రామ్ వాటర్ పైప్ లైన్లను నాగోల్ మూసీ వరకు పూర్తి చేయాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ ,ఆర్కే పురం డివిజన్ కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి కోరారు. మంగళ వారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌ను కలిసి ఓ వినతి పత్రాన్ని అందజేశారు. ఎల్బీనగర్ నుంచి అల్కాపురి జంక్షన్ వరకు వేస్తున్నటువంటి స్ట్రామ్ వాటర్ పైప్ లైన్లను నాగోల్ మూసీలోకి త్వరగా పనులు పూర్తి చేయాలని కోరుతూ జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. జోనల్ కమిషనర్ రూ. 25 కోట్ల రూపాయల అంచనాతో మంజూరు చేయడం జరిగిందని పైపు లైన్ పనులు త్వరగ పూర్తి చేయిస్తామని కార్పొరేటర్లకు తెలియజేశారు.

## జీఎం కార్యాలయంలో ముందస్తు అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



**చట్టం రామగుండం :** 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రామగుండం ఏరియా 1 లోని అన్ని గనులు మరియు డిపార్ట్ మెంట్ లలో ముందస్తు సామూహిక యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా జియం కార్యలయం నందు ఉద్యోగులు, అధికారులతో సామూహిక యోగా కార్యక్రమములు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమమునకు ఆర్జీ 1 ఏరియా జియం డి.లలిత్ కుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్జీ 1 జియం డి.లలిత్ కుమార్ మాట్లడుతూ ప్రతీ ఒక్కరు నిత్య జీవితంలో ఒక్క గంట సమయం కెటాయిస్తే ఏలాంటి జబ్బులు దరిచేరవని యోగా ఆరోగ్య పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని యోగా ద్వారనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధింస్తుందని ఇట్టి యోగా ద్వారా భారత దేశానికి అంతర్జాతీయ గుర్తింపు లభించినదని సంస్థలో పని చేయుచున్న ఉద్యోగులు వారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమం నిర్వహించబడుతున్నదని సింగరేణి సంస్థ చైర్మన్ & మెనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం (ఐ.ఆర్.ఎస్) ఇట్టి కార్యక్రమం సింగరేణి వ్యాప్తంగా నిర్వహించడం సంతోషించదగిన విషయమని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా యోగా బహుళ ప్రాచుర్యం పొంది నేడు ఆరోగ్య ప్రధాయినిగా నిలుస్తున్నదని దీనిని అందరు ఆరోగ్యవంతమైన జీవన విధానానికి యోగా శిక్షణ ఆచరించి మంచి ఆరోగ్యవంతులుగా ఉండాలని అందరి చేత యోగ ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగినది. అలాగే ఆర్జీ 1 ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్ మెంట్స్ లలో ఉద్యోగులచే సాముహిక యోగా కార్యక్రమములు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్ రావు, సిఎం.ఓ.ఐ ప్రతినిధి శ్రావణ్ కుమార్, జిఎం ఆఫీస్ ఇంచార్జ్ రాజు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిప్యూటి పర్సనల్ మేనేజర్ నాగుల వేణు, సీనియర్ పిఒ హనుమంత రావు, ఫిరోజ్ ఖాన్, జిఎం ఆఫీస్ సిబ్బంది యోగ శిక్షకులు అన్నపూర్ణ, జ్యోతి తదితరులు పాల్గోన్నారు.

## రేవంత్ రెడ్డి వైఫల్యాలను ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న కేటీఆర్



**చట్టం రామగుండం :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వైఫల్యాలను, చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న కేటీఆర్ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతు న్నారని, రేవంత్ రెడ్డి తన 18 నెలల పాలనలో కేటీఆర్ పై 14 కేసులు పెట్టారని మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. గుంపు మేస్త్రి రేవంత్ రెడ్డి కుట్రలో భాగంగా ఏసీబీ కార్యాలయానికి విచారణకు తెలంగాణ భవన్ నుంచి వెళ్తున్నా సందర్భంగా కేటీఆర్ ని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కలిసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రేవంత్రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, 420 హామీల ఊసే లేదన్నారు. ప్రశ్నిస్తున్న గొంతులను నొక్కేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. కేటి రామన్న కడిగిన ముత్యంలా బయటికి రావాలని అంజనేయ స్వామి నీ వేడుకుని వారికి అంజనేయ స్వామి దీవెనలు ఉంటాయని మా వానరా సైన్యం తోడుగా ఉంటుందని రామన్న తెలిపామని చెప్పారు. ఈ కార్యక్రమం మాజీ పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్ తో పాటు నాయకులు పాల్గొన్నారు..

## తాత్కాలిక బస్ షెల్టర్ నిర్మాణం




**చట్టం రామగుండం :** గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కనుకుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఊర్లోకి వెళ్లే ప్యాసింజర్స్ ఎండకు మరియు వర్షానికి బస్సు కొరకు ఎదురుచూస్తూ ఎండ వర్షాలకు ఇబ్బంది పడుతున్నడంతో కనుకుల చారిటబుల్ ట్రస్ట్సూర్య చంద్ర కన్సక్షన్స్ కేముండయ్య కె రవిచంద్ర దాతలుగా వచ్చి తాత్కాలిక బస్ స్టాప్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ పా లీడర్ మహంకాళి స్వామి గట్ల రమేష్ ముస్తఫా పాతపల్లి ఎల్లయ్య పాల్గొని వారి చేతుల మీదుగా తాత్కాలిక బస్ స్టాప్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం కనుకుల చారిటబుల్ ట్రస్ట్ సూర్య చంద్ర కన్సక్షన్స్ కేముండయ్య కె రవిచంద్ర ఘనంగా అభినందించారు.

## తపాలా శాఖ ఆధ్వర్యంలో డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం




**చట్టం భీంగల్ :** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణ పరిధిలోగల తపాలా శాఖ ఆధ్వర్యంలో డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం పోస్టల్ పథకాలపై అవగాహన సదస్సు ను మన భీంగల్ గ్రామ కమ్యూనిటీ హాల్లో విడీసీ అధ్యక్షులు రవి అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది. దీనిలో భాగంగా పోస్ట్ ఆఫీస్ లో పథకాలు (SB,RD,SSA,TD,PPF,MIS,SCSS) మరియు గ్రామీణ తపాలా జీవిత బీమా, తపాలా జీవిత బీమాగురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం జరిగినది. పోస్ట్ ఆఫీస్ లో స్మాల్ సేవింగ్స్ అకౌంట్స్ మొదలుకొని ఇన్సురెన్సు, సుకన్య సమృద్ధి అకౌంట్, ప్రజా భవిష్య నిధి ఖాతా, ఆధార్ ద్వారా చెల్లింపులు, ప్రమాద బీమా పథకాలు అన్నీ కూడా వివరించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో వి. డి. సి అధ్యక్షులు రవి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ విల్సన్, ఉపాధ్యాయులు ఈశ్వర్, మెప్మా అధ్యక్షురాలు జలజ, సబ్ పోస్ట్ మాస్టర్ ప్రదీప్ , vdc casher కపు కుమారి హరీష్, మెయిల్ ఓవర్సీస్ చంద్రశేఖర్ గ్రామ ప్రజలు మరియు తపాల సిబ్బంది పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
నిజామాబాద్
బుధవారం
18.06.2025


# డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కరాటే మొండయ్యకు ఘన సన్మానం

- సెకండ్ హార్ట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ ఆరోగ్య మేరీ
- ప్రపంచ కరాటే దినోత్సవ సందర్భంగా చట్టం ప్రత్యేక ఫోకస్



**చట్టం రామగుండం :** ప్రపంచ కరాటే దినోత్సవం సందర్భంగా సెక్రెటరీ హార్ట్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు అన్ని రంగాలలో తమ ప్రతిభను కనబరుస్తూ ఇంటర్నేషనల్ కరాటే సందర్భంగా స్కూల్ యాజమాన్యం కరాటే సీనియర్స్ కరాటే మాస్టర్ కె మొండయ్య బ్లాక్ బెల్ట్ 8 డాన్ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ను మంగళవారం పాఠశాల ఆవరణలో పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ ఆరోగ్య మేరీ ఆధ్వర్యంలో కరాటే విద్యార్థులు ఇతర సీనియర్స్ ఘనంగా సన్మానించారు కరాటే ముండయ్య అంటే ఎవరు? ఎందుకు ఆయనను కరాటే మొండయ్యగా పిలుస్తున్నారు అని ఒక్కసారి గతంలోకి వెళితే కొయ్యడ మొండయ్య అనే ఈ మాస్టర్ 1976 లో సింగరేణి సంస్థలు ఉద్యోగం చేరారు 76 నుండి 2005 వరకు రామగుండం సింగరేణి డివిజన్లో పలు డిపార్టెంట్లో పనిచేసి పదవీ విరమణ పొందారు మొదటి నుండి కరాటే పట్ల ఎంతో ఆసక్తి చూపే ముండయ్య 1977 కంటే ముందు కరాటే నేర్చుకొని సింగరేణి గని కార్మికుడిగా ఈ ప్రాంతంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులకు కరాటే శిక్షణను ప్రారంభించారు 48 సంవత్సరాలు సుదీర్ఘ చరిత్రలో దాదాపు పదివేలకు పైగా అనేక డిపార్ట్మెంటల్ లో పనిచేసే వారికి వారి ఉత్సాహం కోరిక మేరకు కరాటే నేర్పించి కొయ్యడముండయ్య అనే పేరు సర్టిఫికెట్లకే పరిమితమై సమాజంలో మాత్రం కరాటే మొండయ్య అనే పేరుతోనే చలామణులకు రావడం జరిగింది ఈనాడు కొయ్యడమండయ్య అంటే ఎవరు అని అటువంటి పరిస్థితి ఉంది అదే కరాటే మొండయ్య అంటే ఓ మాస్టారు అని గొంతెత్తి అరిచే వేలాదిమంది విద్యార్థులను తయారు చేసుకున్నారు ఆనాటి శ్రీరామ విద్యాలయం పాఠశాలలో ఉపాధ్యాయులకు విద్యార్థులకు కరాటే నేర్పే ప్రక్రియను శ్రీకారం చుట్టారు అక్కడినుండి అనేక పాఠశాలలు సింగరేణి బొగ్గు గని కార్మికులకు పోలీస్ డిపార్ట్మెంట్లో పోలీసులకు ఉన్నతాధికారులకు డాక్టర్లకు ఇంజనీర్లకు సింగరేణి ఆఫీసర్లు మేనేజర్లు అండర్ మేనేజర్లకు కరాటేలో శిక్షణ ఇస్తూ తన ప్రస్థానం కొనసాగిస్తూ వస్తున్నారు. పదవి విరమణ పొందిన తర్వాత కూడా ప్రస్తుతం డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ 8 డాన్ హోదాలో కొనసాగుతున్నారు 2004లో మలేషియాలో జరిగిన ఇంటర్నేషనల్ కరాటే పోటీల్లో రెండవ స్థానానికి కైవసం చేసుకొని మరొకసారి తన సత్తాను ఇండియా జెండాను ఎగరవేశారు ఇంకా ఒక ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే కాకుండా వరంగల్ కాగజ్నగర్ నిజామాబాద్ జిల్లాలోనే కాకుండా మహారాష్ట్ర ఇతర రాష్ట్రాల్లో కూడా కరాటే మాస్టర్ గా తన శిక్ష శిక్షణను కొనసాగించారు తన 48 సంవత్సరాల కరాటే జీవితంలో 24 సార్లు ఇంటర్నేషనల్ టోర్నమెంట్ పోటీలకు జడ్జిగా న్యాయం నిర్ణయితగా కొనసాగారు తన సర్వీస్ లో వెంకటరెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ సమయంలో మూడు బై నాలుగు స్టీల్ రోడ్డును బ్రేక్ చేసి రాష్ట్రంలోనే ఉత్తమ కరాటే మాస్టర్ గా అవార్డు పొందారు ఇలాంటి ప్రతివగలిగిన కరాటే ముండయ్యను ప్రపంచ కరాటే దినోత్సవం సందర్భంగా సీక్రెట్ హార్ట్ స్కూల్ ప్రిన్సిపల్ ఆరోగ్య మేరీ ఎన్సిసి షిఫ్ట్ ఆఫీసర్ జ్యోత్స్న మాస్టర్ ట్రైనింగ్ విభాగంలో క్రాంతి బ్లాక్ బెల్ట్ 8 డాన్ అమృత సాయి బ్లాక్ బెల్ట్ సెకండ్ హ్యాండ్ ఇంటర్నేషనల్ గోల్డ్ మెడలిస్ట్ నేషనల్ రిఫి వరుణ్ నేషనల్ గోల్డ్ మెడలిస్ట్ డి సాన్వి లతోపాటు కరాటే విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ కు షాక్ ఇచ్చిన సొంత పార్టీ నేతలు



**చట్టం నేరడిగొండ :** నేరడిగొండ మండలంలోని క్యాంప్ కార్యాలయంలో నేరడిగొండ మండలం యువ నాయకులు దయాకర్ ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో యువకులు రఘు, సాయి, శృతిన్, మురళీ, కన్నా, శివ, సిద్ధు, క్రాంతి, రోహిత్, సీమంతు, అది, సాయి, సన్నీ వారు మాట్లాడుతూ యువకులకు ప్రాధాన్యత కాంగ్రెస్ పార్టీలోనే ఉందని, BRS పార్టీ మాటలకే పరిమితమైందనీ దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వని ఉద్యోగాలు ఒకే సంవత్సరంలో రేవంతన్న కల్పించడం జరిగిందన్నారు. నిరుద్యోగుల కోసం రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగులను ఆదుకోవాలనే రేవంతన్న సంకల్పం నచ్చే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో యువకులకు పెద్దపీట వేస్తామని రాబోయే కాలం యువకులది అని ,ఖచ్చితంగా చేరిన వారిని పార్టీలో సమోచిత స్థానం కల్పిస్తామని అందరం కలిసి కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలని, రానున్న స్థానిక ఎన్నికల్లో కష్టపడాలని యువకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నేరడిగొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆడే వసంతరావు, బోథ్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజశేఖర్ రెడ్డి, పసుల చంటి, రమేష్, మౌలానా, సద్దాం, మాజీ బోథ్ MPTC కురుమే మహేందర్ ఉన్నారు.

## అభివృద్ధిలో దూసుకుపోతున్న భారత్



**చట్టం న్యూస్ లింగంపేట్:** లింగంపేట బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో 11 సంవత్సరాల మోడీ పాలన అభివృద్ధి పోస్టర్ ఆవిష్కరణ చేశారు మంగళవారం లింగంపేట మండల కేంద్రంలో బిజెపి లింగంపేట మండల శాఖ ఆధ్వర్యంలో మోడీ 11 సంవత్సరాల లో చేసినటువంటి అభివృద్ధి పనుల పైన కార్యకర్తల సమావేశం నిర్వహించి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా లింగంపేట బిజెపి మండలాధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల్లో చేసినటువంటి సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని అన్నారు. ఈ దేశాన్ని ప్రపంచ దేశాల్లోనే నాలుగవ స్థానానికి మన భారతదేశం వెళ్లడం అనేది బిజెపి పాలనలో మోడీ చేసినటువంటి దేశ అభివృద్ధి కారణంగా మాటిచ్చిన విధంగా నల్లధనాన్ని నోట్ల రద్దుతో విదేశీ బ్యాంకుల్లో మగ్గుతున్నటువంటి డబ్బులు విలువ లేకుండా చేసి ఈరోజు దేశాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ ప్రపంచ దేశాలకు దీటుగా డిజిటల్ భారత్ దిశగా ఈరోజు భారతదేశం ప్రపంచ దేశాలకు దీటుగా అభివృద్ధి పథంలో ముందుకు దూసుకు వెళ్తోందన్నారు, పేదరికం నిర్మూలించడానికి జీరో ఖాతాలను పేద ప్రజలకు ఇచ్చి ప్రభుత్వ పథకాలకు సంబంధించిన డబ్బులు నేరుగా వారి అకౌంట్లో వేసి పేదవారి అభివృద్ధికి కృషి చేస్తున్నారనీ తెలిపారు, భారతదేశంలో నాలుగు కోట్ల పైచిలుకు ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది. కోవిడ్ వంటి మహమ్మారి భారత దేశంలో విజృంభిస్తున్న సమయంలో కోవిడ్ నుంచి భారతీయ ప్రజల ప్రాణాలను కాపాడిన మహానుభావుడు నరేంద్ర మోడీ అని ప్రపంచ దేశాలకు కూడా కోవిడ్ వ్యాక్సిన్ ఉచితంగా ఇచ్చి ఈ దేశం యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పినటువంటి గొప్ప వ్యక్తి అని రానున్న కాలంలో నరేంద్ర మోడీ పాలన దిశగా తెలంగాణ వ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కోఆర్డినేటర్ వడ్ల రామచందర్ చారి సహ కోఆర్డినేటర్ శివన్న, నవీన్ కుమార్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి కుమ్మరి శ్రీకాంత్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ఆంద్యాల ఉదయ్, బీజేవైఎం మండల అధ్యక్షులు మార్గం రజినీకాంత్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రాజారాం బాలయ్య, ఎస్ టి మోర్చా మండల అధ్యక్షులు రాందాస్, మండల ప్రధాన కార్యదర్శి మార్గం సుభాష్, మండల ఉపాధ్యక్షులు గొల్ల సాయిలు, కోలా అల్లూరి, బిజెవైఎం గ్రామ అధ్యక్షులు రాకేష్, బూత్ అధ్యక్షులు బొల్లు గణేష్, బందెల భీమయ్య, రాజారాం సురేష్, ముకుంద రెడ్డి, మార్గం అశోక్ తదితరులు పాల్గొన్నారు

## బూత్ లెవల్ లో మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చెయ్యాలి



**చట్టం, జగిత్యాల ప్రతినిధి :** రానున్న రోజుల్లో మహిళా కాంగ్రెస్ ను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి, బూత్ లెవల్ నుండి మహిళా కాంగ్రెస్ ను బలోపేతం చెయ్యాలని తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, జగిత్యాల జిల్లా ఇంచార్జి సుగుణ రెడ్డి అన్నారు. మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు ఆల్క లంబా ఆదేశాల మెరకు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు సూచనల మేరకు మహిళా కాంగ్రెస్ జగిత్యాల జిల్లా శాఖ సమీక్ష సమావేశానికి మంగళవారం ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మహిళా కాంగ్రెస్ పనితీరును అడిగి తెలుసుకొని, నివేదికను పరిశీలించారు. ఈ సందర్భంగా సుగుణరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. ఉచిత ఆర్టీసీ బస్ సౌకర్యం తో పాటుగా, రాష్ట్రం లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చెయ్యడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను గడప గడపకు తీసుకెళ్ళి ప్రజలకు వివరించాలని సూచించారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు గెలుపే లక్ష్యంగా మహిళా కాంగ్రెస్ సభ్యులు ప్రత్యేక కృషి చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు, జగిత్యాల ఇంచార్జీ సుగుణ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సుమలత, జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, రాష్ట్ర మహిళాకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభరాణి, గోపి మాధవి, అల్లాల సరిత, సరళ ,పిప్పరి అనిత, మమత, సిరికొండ పద్మ, అచ్చ లావణ్య, చిట్ల లత సులోచన , మ్యాదరి లక్ష్మి, కొంద్రా విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పుకార్లను నమ్మవద్దు – విద్యార్థుల తరగతులు యథావిధిగా కొనసాగుతున్నాయి



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ఖానాపూర్ మండలంలోని రాజుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల గేటుకు సోమవారం కాంట్రాక్టర్ తాళం వేసిన ఘటనపై జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి పాఠశాల తెరిపించింది. ప్రస్తుతం విద్యార్థులు యథావిధిగా తరగతులకు హాజరవుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి అనవసర పుకార్లు, అపోహలు వ్యాపిస్తున్నాయి. పుకార్లను నమ్మవద్దని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి అసత్య ప్రచారాలు చేయడం ద్వారా గందరగోళం సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా ప్రజలు, తల్లిదండ్రులు ఏవిధమైన భయాందోళన లేకుండా విద్యార్థులను పాఠశాలకు పంపాలని నిర్మల్ జిల్లా యంత్రాంగం స్పష్టం చేసింది.

## ఇందిరమ్మ ఇళ్ళు, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ



**చట్టం, సోన్:** సోన్ మండలం మాదాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు, రూ. 40 లక్షలతో గ్రామంలోని SC కాలనీలో నూతన సీసీ రోడ్లు డ్రైనేజ్ ల నిర్మాణ పనులకు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు సత్యనారాయణ గౌడ్, సరికెల గంగన్న, మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, హరీష్ రెడ్డి, గంగ రెడ్డి, భోజారెడ్డి, రాజేశ్వర్, ముత్యం, సంత రమేష్, కళ్యాణ్, హనుమంత్, సందీప్, ఉదయ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన వ్యక్తి కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**చట్టం, రామాయంపేట :** బీహార్ కు చెందిన సోను పాశ్వాన్ని తండ్రి జాగరు పాశ్వాన్ కూలి పనికై వచ్చి రామాయంపేటలో నివాసం ఉంటూ జయంతి ఫీడ్స్ లో కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నారు తనకు చిన్నాయ నాన్న అయినా అజిత్ 15 62025 నాడు రాత్రి 8 గంటల సమయంలో బయటకు వెళ్తున్నాను చెప్పి తిరిగి రాలేదు అందు విషయమై రామాయంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అందుకోసం కేసు చేసి పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## ఖని వన్ టౌన్ పరిధిలో భారీగా తగ్గిన క్రైమ్

**చట్టంరామగుండం :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ అంటే ఒక ప్రత్యేకత. గోదావరిఖని పట్టణమే ఒక జాతరగా ఆవిర్భవించిన విషయం తెలిసిందే. అనేక రకాల విభిన్న మనస్తత్వాలు గల ప్రజలతో కూడుకున్న ఈ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాల సంఖ్య, రౌడీషీటర్ల సంఖ్య, సినీ ఫక్కీలో జరిగే హత్యలు, దొంగతనాలకు నిలయం. ఇలాంటి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కి ఏ సర్కిల్ ఇన్స్పెక్టర్ వచ్చినా విధుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటూ బదిలీ అయిన సందర్భాలు లేకపోలేదు. కానీ 16 నెలల క్రితం 2024 జనవరిలో గోదావరిఖని వన్ టౌన్ సీఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఏ.ఇంద్రసేనా రెడ్డి ఆది నుండి ఇప్పటివరకు తన అడ్మినిస్ట్రేషన్ లో ఎప్పుడు కొత్తదనంతోనే ఇన్వెస్టిగేషన్లో అలుపెరుగని అధికారిగా పేరు సంపాదించుకున్న తీరు ఈ ప్రాంత ప్రజలందరి మనసులో నిలిచిపోయిందని చెప్పక తప్పదు. అసలు ఈ ఇంద్రసేనారెడ్డి ప్రస్థానం ఏంటా అని ఒక్కసారి మననం చేసుకుంటే వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణములో జన్మించిన ఇతను మొదటి నుండి పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని సాధించడంలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా ముందడుగు వేయాలని పట్టుదలతో కొనసాగుతూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో తన లక్ష్యం నెరవేర్చుకోవాలంటే పోలీస్ డిపార్ట్మెంట్లో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టుకోవాలని భావించి ఎస్సైగా ఉద్యోగాన్ని సంపాదించుకొని మొదట వీణవంక మండల కేంద్రంలో సబ్ ఇన్స్పెక్టర్గా తన పోలీస్ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆనాటి నుండి అంచలంచలుగా ఎదగడమే కాకుండా తన లక్ష్యసాధన కోసం సమాజంలో జరుగుతున్న అవినీతిని అనైకృతను దౌర్జన్యాలను అరికట్టడంలో ఒక ప్రత్యేక పద్ధతిలో ముందుకు సాగుతున్న ఇంద్రసేనా రెడ్డి పై అధికారుల మన్ననలుపొందుతూ వచ్చారు. తన సేవలను గుర్తించిన పోలీస్ అధికార యంత్రాంగం సిఐగా ప్రమోషన్ ఇవ్వడంతో ఎల్ఎండిలో తిమ్మాపూర్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా మొదటి సారీగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆనాటి నుండి మానకొండూర్, కరీంనగర్, సుల్తానాబాద్ ఏరియాలలో సిఐగా విధులు నిర్వహిస్తూ, బదిలీ మీద అతి కీలకమైన ముళ్ళ కిరీటం లాంటి గోదావరిఖని వన్ టౌన్ సీఐగా 16 నెలల క్రితం పదవీ బాధ్యతలు చేపట్టి తనదైన శైలిలో శాంతి భద్రతల పరిరక్షణ ప్రారంభించారు. ఒకనాడు ఇదే గోదావరిఖనిలో ఎస్సైగా పనిచేశారు. 16 నెలల తన అడ్మినిస్ట్రేషన్ లో రౌడీషీటర్లకు దడ పుట్టించి వారి ఆలోచన విధానాన్ని మార్చుకునేలా చేశారు. తనదంటూ ప్రత్యేక శైలిలో ఎలాంటి కేసుల బ్యాలెన్స్ లేకుండా చేసుకుంటూ అధికారుల మన్ననలను పొందారు. సామాన్యుడికి సామాజిక న్యాయం అందేలా వంద శాతం తన ఆలోచన విధానానికి అనుగుణంగా ముందుకు సాగుతున్నారు. కొన్ని ప్రత్యేకమైన మొండి కేసుల్లో ఇన్వెస్టిగేషన్ లో తన ఆలోచన పరిజ్ఞానాన్ని అమలుపరుస్తూ కరుడుగట్టిన కేసులను సైతం సునాసాయంగా పరిష్కరించిన సిఐగా పేరు గడించారు. విధి నిర్వహణలో సమయపాలన అనేది లేకుండా 24 గంటలు తన పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న అలజడులను అరికట్టడంలో అహర్నిశలు కృషి చేస్తూ ముందుకు సాగుతూ ఇప్పటివరకు ఈ ప్రాంతంలో ఏ సర్కిల్ ఇన్స్పెక్టర్ చేయని విధంగా వాక్ పెట్రోలింగ్ పట్టణ వీధుల ఉండా ఒకరే తిరుగుతూ, పోకిరిలకు, రోడ్డు రోమియోలకు దడ పుట్టిస్తున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో తన వన్ టౌన్ సహచర సీఐ, ఎస్ఐలతో పూర్తి సిబ్బందితో చర్చిస్తూ పరిష్కార ధోరణిలో తన విధి నిర్వహణలో ఎప్పుడు ముందుకు సాగుతున్న ఈ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి పనితీరు చూస్తే ఎవరైనా హ్యాట్సాఫ్ అనాల్సిందే.



## కాంగ్రెస్‌తో మిత్ర బంధం కొనసాగిస్తూనే పోరాటాలు



**చట్టం, సిరిసిల్ల:** తెలంగాణ లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో మిత్ర సంబం ధాలు కొనసాగిస్తూనే ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తామని నూతనంగా ఎన్నికైన సీపీఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ అన్నారు. మంగళ వారం సిరిసిల్ల పట్టణం సీపీఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన మంద సుదర్శన్ను సీపీఐ జిల్లా, పట్టణ నాయకులు శాలువాతో సన్మానించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మంద సుదర్శన్ మాట్లాడారు. జిల్లాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరులైన బద్దం ఎల్లారెడ్డి, అనబేరి ప్రభాకర్‌రావు, గుమ్మి పుల్లయ్య స్ఫూర్తితో జిల్లా కౌన్సిల్ కార్యవర్గం సభ్యుల సహకారంతో సీపీఐకి జిల్లాలో పునర్ వైభవం తీసుకొస్తామన్నారు. రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలలో పార్టీ బలంగా ఉన్నచోట సీపీఐ పోటీ చేస్తుందన్నారు. జిల్లాలో అన్ని ప్రజా సంఘాలను బలోపేతం చేస్తూ కార్మికవర్గ ప్రయోజనాల కోసం నిరంతరం పనిచేస్తామని అన్నారు. జిల్లాలో వ్యవసా యానికి యోగ్యమైన లక్ష ఎకరాల పైచిలుకు పోడు భములు ఉన్నాయని వాటిని అర్హులైన రైతు కూలీలకు పంచాలని భవిష్యత్తులో పోరాటాలు చేస్తామన్నారు. జిల్లాలోని అర్హులైన నిరుపేదలందరికి కూడా ప్రభు త్వం నివేశ స్థలాలు ఇచ్చి నిర్మాణం కోసం రూ.8లక్షలు ఇవ్వాలని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మానేరు నదిపై దాదాపు రూ. 100 కోట్ల ప్రజాధనాన్ని వెచ్చించి తొమ్మిది చెక్ డ్యాములు నిర్మించగా అందులో ఏడు చెక్ డ్యాములు వరదలతో కూలిపోయాయని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని తిరిగి నిర్మించి గతంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా చెక్ డ్యాములను నిర్మించిన కాంట్రాక్టర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 40 సంవత్స రాల క్రితం సీపీఐ ఆధ్వర్యంలో సుదీర్ఘమైన పోరాటాలు చేసి బద్దం ఎల్లారెడ్డినగర్‌లో సుమారు 2000 మందికి నివేశ స్థలాలు ఇప్పించడం జరిగిందన్నారు. నాటి నివే శన స్థలాలకు గత ప్రభుత్వం రిజిస్ట్రేషన్ హక్కులను కల్పించాలని సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపటినా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపిం చారు. రిజిస్ట్రేన్ హక్కులు లేక పోవ డంతో లబ్ధిదారులు ఆర్థికంగా అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని కాం గ్రెస్ ప్రభుత్వం లబ్ధిదారులకు రిజిష్ట్రేషన్ హక్కులు కల్పించేందుకు చట్టప రమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్ర భుత్వం ఆదివాసీ హక్కులను పూర్తిగా కాలరాస్తోందని అందులో భాగంగా ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసీ లను అడవుల నుంచి తరిమివేసే ప్రయత్నంలో భాగం గా ప్రశ్నించే వారిని ఎన్‌కౌంటర్ల పేరుతో చంపుతుంద ని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్రంలోని బీజేపీ ప్రభు త్వం ఆపరేషన్ కగార్‌ను విరమించుకోవాలని మావో యిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఐ మాజీ జిల్లా కార్య ద ర్శి గుంటి వేణు, పట్టణ కార్యదర్శి పంతం రవి, నాయ కులు కదారి రాములు, అజ్జ వేణు, మీసం లక్ష్మన్, కేవీ అనసూర్య, మంద అనిల్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## అంగన్ వాడి పాఠశాలలో పిల్లలకు విద్యతోపాటు ఆటపాటలు ... పౌష్టికాహారం



**ట్టం . మల్యాల :** జగిత్యాల జిల్లాలో ని మల్యాలలో అంగన్వాడి కేంద్రాలలో అమ్మ మాట అంగన్వాడి బాట అనే కార్యక్రమాన్ని సిడిపిఓ, సూపర్వైజర్ వీరలక్ష్మి, శారదలు నిర్వహించిన కార్యక్రమానికి అంగన్వాడి సెంటర్లో కార్యక్రమాన్ని నిర్వహించి పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలని. విద్య బుద్ధులతో పాటు ఆటపాటలను నేర్పిస్తూ అన్ని అంగన్వాడి సెంటర్లు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లాలని టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది టీచర్స్ సంతోషి రాణి స్వప్న పద్మ తోపాటు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చోడి చేతిలో రాయి



**చట్టం, ఇందల్వాయి :** ఇందల్వాయి మండల పరిధిలోని పోలీస్ స్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి ఆర్టీసీ బస్సు పై రాళ్లు రువ్వినాడు. బస్సు లో ప్రయాణం చేస్తూ దూసగం గ్రామానికి చెందిన తరుణ్ కు రాయి గట్టిగా తలకు తగిలి తీవ్ర రక్త స్రావం అయింది. వెంటనే అతన్ని ఇందల్వాయి ప్రయివేట్ ఆసుపత్రి నందు చికిత్స అందించారు. తరుణ్ దూసగం నుండి కామారెడ్డి ప్రయాణం చేస్తున్నాడు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని ఇందల్వాయి ఎస్ ఐ సందీప్ అన్నారు.

## వీడీసీలకు ఐదేళ్ల జైలు శిక్ష ఫలించిన సీపీ సాయి చైతన్య హెచ్చరిక!



**చట్టం నిజామాబాద్:** గ్రామ అభివృద్ధి కమిటీ (వీడీసీ)ల అరాచకాలపై నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పటిష్ఠ చర్యలు తీసుకుంటామని గతంలో చేసిన హెచ్చరికలు ఇప్పుడు ఫలితాలను ఇస్తున్నాయి. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న వీడీసీ సభ్యులకు జైలు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవడం ద్వారా పోలీస్ కమిషనర్ తమ చిత్తశుద్ధిని చాటుకున్నారు. పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచే వీడీసీల అక్రమాలపై కఠినంగా వ్యవహరిస్తామని సాయి చైతన్య స్పష్టం చేశారు. ఈ ప్రణాళికలో భాగంగా, పాత కేసులను గుర్తించి, వాటిపై వేగంగా విచారణ చేపట్టారు. జ్యుడీషియల్ ఎంక్వైరీ అనంతరం స్పెషల్ కోర్టులు, ఫాస్ట్ ట్రాక్ కేసుల ద్వారా త్వరితగతిన విచారణలు పూర్తి చేశారు. ఈ ప్రయత్నంలో భాగంగా, జక్రాన్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన ఒక కేసులో 13 మంది వీడీసీ సభ్యులకు ఐదేళ్ల జైలు శిక్ష పడేలా పోలీస్ అధికారులు కృషి చేశారు. పోలీస్ శాఖ కష్టానికి దక్కిన ఫలితంగా దీనిని కమిషనర్ సాయి చైతన్య వెల్లడించారు. "ఏ గ్రామానికి సంబంధించిన గ్రామ అభివృద్ధి కమిటీలు (వీడీసీ) కులం పేరుతో గానీ, మతం పేరుతో గానీ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవాలని ప్రయత్నించినా, ఎవరినైనా ఇబ్బందులకు గురిచేయాలని ప్రయత్నించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని కమిషనర్ సాయి చైతన్య మరోసారి హెచ్చరించారు. ఈ తీర్పు ఇతర వీడీసీలకు ఒక హెచ్చరికగా నిలుస్తుందని, భవిష్యత్తులో అలాంటి అరాచకాలకు పాల్పడకుండా నిరోధిస్తుందని పోలీస్ అధికారులు భావిస్తున్నారు.

## సీఎం రిలీఫ్ అండ్ చెక్కు పంపిణి



**చట్టం, రామాయంపేట :** నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన పడమటిదేవరాజు 24వేల సీఎంఆర్ఎఫ్ మంజూరు కావడంతో మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి, చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందించారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులకు సహకరించిన మెదక్ ఏమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావు,లకు గ్రామస్తుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అక్క పల్లి రాంరెడ్డి, డైరెక్టర్ బాజా రమేష్,కాకి రాజయ్య, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మల్లేశం, మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్, బొమ్మన శ్రీనివాస్, బిక్షపతి, గుండా ఎల్లం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల విద్యార్థుల కోసం బడిబాట కార్యక్రమం



**చట్టం న్యూస్ లింగంపేట్ :** బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ డే( సమ్మిళిత విద్య ) సందర్భంగా లింగంపేట్ మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలను చేర్పించారు. కార్యక్రమంలో భాగంగా మండల విద్యాశాఖ అధికారి శ్రీ షౌకత్ అలీ మాట్లాడుతూ క్రమం తప్పకుండా పిల్లలని భవితా సెంటర్ కి, ఫిజియోథెరపీ క్యాంపునకు తీసుకురావాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వం నుండి ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందిస్తున్నటువంటి విద్య సదుపాయాలు, సహాయక ఉపకరణాలు, ఆర్థిక సహకారాల గురించి వివరించారు ఈ కార్యక్రమంలో స్థానిక మండల విద్యాశాఖ అధికారి, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు మణికంఠ, మౌనిక, ఐ ఈ ఆర్ పి అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న గట్టు తిరుపతి గౌడ్



**చట్టం, శంకరపట్నం :** శంకరపట్నం మండలంలోని కేశవపట్నం గ్రామానికి చెందిన లింబాద్రి అనే కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త కు ఇటీవల ప్రమాదం జరిగింది. దీనితో చలించిపోయిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్ బాధితుని ఇంటికి చేరుకొని పరామర్శించి వ్యక్తిగతంగా రూపాయలు 3000 ఆర్థిక సహాయం చేసి తన ఉదారతను చాటుకున్నాడు. ఈ సందర్భంగా లింబాద్రి గట్టు తిరుపతి గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లాలోని మోస్రా మండల పరిధిలోని గోవూరు గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు,యోగా ఆధ్యాపకులు ప్రశాంత్ నేర్పించారు, మండల విద్యాధికారి నాగనాథ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ విద్యార్థులు యోగా నేర్చుకున్నట్లయితే శరీర ఇంద్రుఢత్వం పెరిగి,మనశ్శాంతి కలుగుతుందని,యోగా వలన అనేక రకాలైన ప్రయోజనాలు విద్యార్థులకు కలుగుతాయని ప్రశాంత్ తెలియచేశారు. ప్రతిరోజు విద్యార్థులు కచ్చితంగా యోగా చేయాలని యోగా టీచర్ ప్రశాంత్ తెలియచేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో యోగా టీచర్ ప్రశాంత్, మండల విద్యాధికారి నాగనాథ్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక



# 'ది రాజాసాబ్' కోసం బాలీవుడ్ క్లాసిక్ సాంగ్..కానీ!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన భారీ కామెడీ హారర్ థ్రిల్లర్ 'ది రాజాసాబ్'. మారుతి డైరెక్ట్ చేసిన ఈ సినిమా టీజర్ ఎట్టకేలకు రిలీజ్ కావడం తెలిసిందే. గత కొంత కాలంగా ఆలస్యం అవుతూ వచ్చిన టీజర్ ఫైనల్‌గా ప్రేక్షకుల ముంతుకు వచ్చేసింది. కళ్లు చెదిరే విజువల్స్, డార్లింగ్ ప్రభాస్ మార్కు కామెడీ పంచ్‌లు, మారుతి మార్కు కామెడీ హారర్ ఎలిమెంట్స్‌తో రూపొందిన ఈ సినిమా టీజర్ ప్రేక్షకులతో పాటు అభిమానుల్ని కూడా విశేషంగా ఆకట్టుకుంటూ యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతోంది. ఇందులోని కీలక పాత్రలో బాలీవుడ్ స్టార్ సంజయ్‌దత్ నటించారు. ఆయన ప్రభాస్‌కు తాతగా ఓ మహల్‌ని ఆవహించిన ఘోస్ట్ క్యారెక్టర్‌లో సంజయ్‌దత్ కనిపించబోతున్నారు. ప్రభాస్ సీరిస్ టోన్‌ని వీడి కామెడీ పంచ్‌లతో తనదైన మార్క్ హాస్యంతో అలరించబోతున్నారని టీజర్‌తో స్పష్టమైంది. ఇక ఇందులో ప్రభాస్‌కు జోడీగా ముగ్గురు ముద్దుగుమ్మలు నటించారు. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ మూవీలో ప్రభాస్‌తో రొమాన్స్ చేస్తున్నారు. అయితే ఈ మూవీ కోసం ప్రభాస్ ఇంట్రడక్షన్ సాంగ్‌ని దర్శకుడు మారుతి ఓ రేంజ్‌లో ప్లాన్ చేశాడట. ఇందులో ప్రభాస్‌తో పాటు ముగ్గురు హీరోయిన్‌లు కూడా ఉండేలా డిజైన్ చేశాడట. దీని కోసం బాలీవుడ్ క్లాసిక్ సాంగ్‌ని తీసుకుని దాన్నే రీమిక్స్‌గా వాడాలనుకున్నాడట. కానీ ఆడియో రైట్స్ గుర్తుకొచ్చి సదరు బాలీవుడ్ క్లాసిక్ సాంగ్‌కు సంబంధించిన వారిని సంప్రదిస్తే `రాజాసాబ్ టీమ్‌కు కళ్లుబైర్లు కమ్మాయని తెలిసింది. సదరు బాలీవుడ్ సంస్థ క్లాసిక్ సాంగ్ కోసం రైట్స్ రూపంలో రూ.5 కోట్లు డిమాండ్ చేసి షాక్ ఇచ్చిందట. దాంతో షాక్‌కు గురైన చిత్ర బృందం ఆ ఆలోచనలో పడినట్టు తెలిసింది. ప్రభాస్‌తో కలిసి ముగ్గురు హీరోయిన్‌లు డ్యాన్స్ చేసే ప్రత్యేక సాంగ్ కాబట్టి క్లాసిక్ సాంగ్ ని తీసుకుంటే సినిమాకు హైలైట్ అవుతుందని భావిస్తే బాలీవుడ్ సంస్థ రూ.5 కోట్లు డిమాండ్ చేయడంతో ఆ ఆలోచనని మేకర్స్ విరమించుకున్నారట. అంత మొత్తం ఇచ్చి మళ్లీ పాట రాయించుకొని, మ్యూజిక్ చేయించుకోవడం ఎందుకు.. తమన్ చేతే కొత్త పాట చేయిస్తే బాగుంటుందని భావించి ఆ బాధ్యతల్ని మళ్లీ తమన్‌కే అప్పగించారట. ఇలాంటి పాటల్ని చేయడంలో తమన్ సిద్ధహస్తుడు కావడంతో అనుకున్న స్థాయిలో ఈ పాట వచ్చేసిందని, థియేటర్లలో ఆడియన్స్ ఈ పాటకు ఉర్రూతలూగడం ఖాయమని తెలుస్తోంది.

# జిమ్ నుంచి వెళుతూ సమంత ఫైరింగ్

సమంత రూత్ ప్రభు రెగ్యులర్ ఫిట్నెస్ ఫ్రీక్ అనే విషయం అందరికీ తెలుసు. జిమ్ యోగా సెషన్స్ ను నిరంతరం ఎంతో డెడికేషన్ తో ఫాలో చేస్తుంది. ప్రస్తుతం హిందీ వెబ్ సిరీస్ లు సినిమాలతో బిజీగా ఉన్న సామ్ ముంబైలోనే నివాసం ఉంటోంది. ముంబై బాంద్రాలోని పోష్ ఏరియాలో జిమ్ నుంచి వెళుతూ కనిపించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండింగ్ గా మారింది. సామ్ తన వెంటపడుతున్న వారిపై సీరియస్ అవుతూ కనిపించింది. ఓవైపు ఫోన్ చెవి దగ్గర పెట్టుకుని ఎవరితోనో మాట్లాడేందుకు ప్రయత్నించింది. త్వరగా జిమ్ ని ముగించి తన కార్ కోసం వెతుకుతూ వెళుతూ కనిపించింది. ఇంకా కార్ రాలేదు మ్యాడమ్ అంటూ అక్కడ ఉన్న మీడియా, పబ్లిక్ కూడా సామ్ వెంటపడ్డారు. అయితే తాను అసౌకర్యంగా ఫీలవుతున్న సమయంలో తననే వీడియో షూట్ చేస్తున్న యువకులనుద్ధేశించి `స్టాప్ ఇట్ గయ్స్! అంటూ చికాకు ప్రదర్శించింది సమంత. తన టోన్డ్ దేహశిరుల్ని అతుక్కుపోయిన స్కిన్ టైట్ స్పోర్ట్స్ వేర్ లో సమంత టూ హా* గా కనిపిస్తోంది. బాంద్రాలో జిమ్ పూర్తి చేసుకుని తిరిగి తన గమ్యస్థానానికి వెళుతోంది. అయితే తనను వెంబడించే ఆకతాయి కుర్రాళ్ల విషయంలోనే ఘర్షణ పడుతూ కనిపించింది. ఈ వీడియో సోషల్ మీడియాల్లో వేగంగా వైరల్ అయింది. సమంత ప్రస్తుతం రాజ్ అండ్ డీకే నిర్మిస్తున్న రక్త్ బ్రహ్మాండ్ వెబ్ సిరీస్ లో నటిస్తున్న సంగతి తెలిసిందే.





# సైలెంట్ గా పని పూర్తి చేస్తున్న యువ హీరోలు

హంగామా వద్దు.. కష్టపడడం ముద్దు.. ప్రస్తుతం ఇదే ఫార్ములా మన టాలీవుడ్ యంగ్ హీరోలు ఫాలో అవుతున్నారని సినీ వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ఒకప్పుడు సినిమా స్టార్ట్ చేయడమే లేట్.. సోషల్ మీడియాలో ఎప్పుడూ సందడి చేసే కొందరు హీరోలు.. ఇప్పుడు మాత్రం తమ పనిని సైలెంట్ గా కానిచ్చేస్తున్నారు. వరుస షెడ్యూల్స్ లో పాల్గొంటూ షూటింగ్ లో పాల్గొంటున్నారు. కంప్లీట్ గా వర్క్ పై ఫోకస్ పెట్టి బిజీగా ఉంటున్నారు. ఇప్పటికే ఎదుర్కొన్న ట్రోల్స్ ను గుర్తించిన వారు.. ఇప్పుడు మంచి అవుట్ పుట్ ఇచ్చే విషయంపై దృష్టి పెట్టారు. ఆ లిస్ట్ లో యువ హీరోలు విశ్వక్ సేన్, వరుణ్ తేజ్, సుధీర్ బాబు, ఆనంద్, సిద్ధూ జొన్నలగడ్డ తదితరులు ఉన్నారు. మాస్ కా దాస్ విశ్వక్ సేన్.. వరుస సినిమాలతో ఆ మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చారు. సోషల్ మీడియాలో ఎప్పుడూ ఏదో ఒక సౌండ్ వినిపించేవారు. కానీ ఇప్పుడు ఎలాంటి సౌండ్ లేకుండా ఫంకీ మూవీని కంప్లీట్ చేస్తున్నారు. కేవీ అనుదీప్ దర్శకత్వం వహిస్తున్న ఆ మూవీ షూటింగ్ కంప్లీట్ అయ్యాక ప్రమోషన్స్ ను స్టార్ట్ చేయనున్నారని టాక్ వినిపిస్తోంది. సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్న మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్.. ఇప్పుడు కొరియన్ హారర్ కామెడీ మూవీ చేస్తున్నారు. మేర్లపాక గాంధీ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఆ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ అయ్యాక రిలీజ్ డేట్ ను ఫిక్స్ చేసి.. ఫుల్ గా ప్రమోట్ చేయాలని చూస్తున్నారట. అప్పటి వరకు సైలెంట్ గా ఉండనున్నారని సమాచారం. యంగ్ హీరో సుధీర్ బాబు.. ఇప్పుడు జటాధరా మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. వెంకట్ కళ్యాణ్ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమా షూటింగ్ ఇటీవల కంప్లీట్ అయింది. భారీ బడ్జెట్ తో రూపొందిన ఆ మూవీ వీఎఫ్ ఎక్స్ వర్క్స్ ప్రస్తుతం జరుగుతున్నాయి. ఆ తర్వాత ప్రమోషన్స్ స్టార్ట్ చేయనున్నారట సుధీర్ బాబు. క మూవీతో బ్లాక్ బస్టర్ అందుకున్న యంగ్ హీరో కిరణ్ అబ్బవరం.. దిల్ రూబాతో షాక్ ని రాశపరిచారు. రీసెంట్ గా కే ర్యాంప్ మూవీ షూటింగ్ కంప్లీట్ చేశారు. ఇప్పుడు చెన్నై లవ్ స్టోరీ మూవీతో బిజీగా ఉన్నారు. కానీ ఎలాంటి సౌండ్ చేయడం లేదు. మెల్లగా పూర్తి చేసి అప్పుడు సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారని టాక్. మరోవైపు, హీరో ఆనంద్ దేవరకొండ.. సితార ఎంటర్టైన్మెంట్స్ తో వర్క్ చేస్తున్నారు. కానీ ఎలాంటి అప్డేట్స్ లేకుండా షూట్ కంప్లీట్ చేస్తున్నారు. సిద్ధూ జొన్నలగడ్డ కూడా తెలుసు కదా మూవీ విషయంలో అదే ఫాలో అవుతున్నారు. మిగతా యంగ్ హీరోలు లాగే జాగ్రత్త పడుతున్నారు. మరి ఎలాంటి హిట్స్ అందుకుంటారో వేచి చూడాలి.

# భయపడి అడుగు ఆపకే..



'తమ్ముడు' చిత్రంతో జూలై 4న ప్రేక్షకుల ముందుకురాబోతున్నాడు హీరో నితిన్. అక్కాతమ్ముడి అనుబంధం నేపథ్యంలో రూపొందించిన ఈ ఫ్యామిలీ డ్రామాకు శ్రీరామ్ వేణు దర్శకుడు. దిల్‌రాజు, శిరీష్ నిర్మాతలు. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచారు. ఈ నేపథ్యంలో మంగళవారం 'భూ అంటూ భూతం..' అనే తొలి గీతాన్ని విడుదల చేశారు. మేనమామ తన మేనకోడలికి ధైర్యం చెప్పే సందర్భంలో ఈ పాటను తెరకెక్కించారు. అజనీష్ లోక్‌నాథ్ స్వరపరచిన ఈ పాటను అనురాగ్ కులకర్ణి, అక్షిత ఆకట్టుకునేలా ఆలపించారు. సింహాచలం మన్నేలా సాహిత్యాన్ని అందించారు. 'భూ అంటూ భూతం వస్తే ఆగకే అమ్మాడీ, ఛూ మంత్రం వేసి దాంతో బొమ్మలాటలాడాలి. పుట్టగానే నేరుగా నువ్వు పరుగెత్తలే, పట్టుకుంటూ పడుతూ నడకే నేర్చావే, భయపడి అడుగు ఆపకే..' అనే ధైర్యవచనాలతో ఈ గీతం సాగింది. కుటుంబ అనుబంధాలకు దర్పణంలా ఈ సినిమా ఆకట్టుకుంటుందని చిత్రబృందం పేర్కొంది. వర్ష బొల్లమ్మ, లయ, సప్తమిగౌడ, స్వసిక విజయన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, రచనదర్శకత్వం: శ్రీరామ్ వేణు.



# 'పెద్ది' అప్‌డేట్... జూన్ నెల మొత్తం అదే!

రామ్ చరణ్ హీరోగా జాన్వీ కపూర్ హీరోయిన్‌గా రూపొందుతున్న 'పెద్ది' సినిమా కోసం మెగా ఫ్యాన్స్ మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముఖ్యంగా యూత్ ఆడియన్స్ ఈ సినిమా కోసం ఎదురు చూస్తున్నారు. మొదటి సినిమా ఉప్పెనతో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న బుచ్చిబాబు ఈ సినిమాను తన గురువు సుకుమార్ స్టైల్ లో రూపొందిస్తున్నాడు. గురువును మించిన శిష్యుడు అనిపించుకునే స్థాయిలో పెద్ది సినిమాను బుచ్చిబాబు రూపొందిస్తున్నాడు అంటూ చిత్ర యూనిట్ సభ్యులు కొందరు అంటున్నారు. రామ్ చరణ్ ను రంగస్థలంలో చూసి అంతా సర్‌ప్రైజ్ అయ్యారు. సుకుమార్ ఆ సినిమాలో రామ్ చరణ్ ను చూపించిన తీరుకు మెగా ఫ్యాన్స్ సైతం వావ్ అన్నారు. ఇప్పుడు రామ్ చరణ్ కొత్త లుక్‌తో పెద్దిలో కనిపిస్తున్నాడు. రంగస్థలం లుక్‌తో పోల్చితే మరింత ఆకట్టుకునే విధంగా 'పెద్ది'లో రామ్ చరణ్ లుక్ ఉంది అంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు. నెట్టింట ఈ సినిమాకు సంబంధించిన విషయాలు జోరుగా ప్రచారం జరుగుతున్నాయి. ఆ మధ్య వచ్చిన గ్లిమ్స్ తో బుచ్చిబాబు షేక్ చేశాడు. ముఖ్యంగా చరణ్‌తో ఆడించిన ఆ క్రికెట్ షాట్‌కి అంతర్జాతీయ స్థాయి క్రికెటర్స్ సైతం ఆశ్చర్యపోతున్నారు. వామ్మో ఇదెక్కడి మాస్ మావ అంటూ నెట్టింట రామ్ చరణ్ బాడీ లాంగ్వేజ్‌కి ఫిదా అవుతున్నారు. సినిమాను వచ్చే ఏడాది సమ్మర్ ఆరంభంలో విడుదల చేయబోతున్నారు. ఇంకా చాలా సమయం ఉంది కదా అని బుచ్చిబాబు స్లోగా షూటింగ్ చేయడం లేదు. సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఇప్పటికే పెద్ది సినిమా షూటింగ్ సగానికి పైగా పూర్తి అయింది. ముఖ్యమైన టాకీ పార్ట్ పూర్తి చేశారు. యాక్షన్ సన్నివేశాలను సైతం షూట్ చేయడం జరిగింది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ జరుగుతోంది. ఈ నెల మొత్తం అదే షూట్ ఉంటుందని తెలుస్తోంది. భారీ యాక్షన్ పార్ట్‌తో పాటు, రెండు మూడు టాకీ పార్ట్ సీన్స్ ను షూట్ చేయడం కోసం ఏర్పాట్లు చేశారు. జూన్ నెల మొత్తం పెద్ది షూటింగ్‌తో రామ్ చరణ్, బుచ్చిబాబు బిజీ బిజీగా ఉండబోతున్నారు. సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఈ ఏడాది చివరి వరకు షూటింగ్‌కు గుమ్మడి కాయ కొట్టే ఆలోచనలో బుచ్చిబాబు ఉన్నాడు. అందుకే గ్యాప్ లేకుండా షూట్ చేస్తున్నాడు.



# బెడ్‌పై జాన్వీ మతి చెడే భంగిమలు

**నేటి జెన్ జెడ్ కిడ్స్ లో జాన్వీ కపూర్ స్టైల్ వేరు. ఈ భామ తన కోస్టార్స్ కంటే అన్నిటిలో అడ్వాన్స్‌డ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు స్టన్నింగ్ ఫ్యాషన్ సెన్స్, మేకోవర్ తో కట్టి పడేస్తుంది. స్టైల్ ఐకాన్ అన్న పదానికి నిలువెత్తు నిదర్శనంగా కనిపిస్తుంది. ఇప్పడు ఈ జెన్ జెడ్ బ్యూటీ మరోసారి తనదైన స్టైల్ ఎలివేషన్ తో మతులు చెడగొడుతోంది. జాన్వీ టాప్ లెస్ దుస్తుల్లో కనిపించి టాప్ లేపేసింది. ఈ కపూర్ బ్యూటీ తనలోని ఇన్నర్ సొగసును ఆవిష్కరించే లోదుస్తులను ధరించింది. అయితే ఈ లోదుస్తులను కవరప్ చేస్తూ, బ్లాక్ కలర్ కోట్ ని కూడా జాన్వీ కపూర్ ధరించింది. ఒక ఫోటోలో జాన్వీ ఊలు జాకెట్ ని కూడా ధరించి కనిపించింది. ముఖ్యంగా బెడ్ పై రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చిన జాన్వీ.. రకరకాల డిజైనర్ లుక్స్ లో కనిపించి హృదయాలను కొల్లగొట్టింది. ఈ ఫోజులు చూడగానే యూత్ జాన్వీ భంగిమలకు మైండ్ బ్లాంక్ అయ్యిందని కామెంట్ చేస్తున్నారు. ఓ నెటిజన్ బెడ్ పై జాన్వీ భంగిమలు చూడగానే మతి చెడింది! అంటూ ట్వీట్ చేసాడు. ప్రస్తుతం ఈ యూనిక్ ఫోటోషూట్ యువతరం వాట్సాపులు, సోషల్ మీడియాల్లో వైరల్ గా మారుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. జాన్వీ కపూర్ ఇటీవలే ఎన్టీఆర్ సరసన దేవర చిత్రంలో నటించింది. వెంటనే మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ సరసన `పెద్ది`లో అవకాశం అందుకుంది. ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా పూర్తవుతున్న సంగతి తెలిసిందే. ఓవైపు చరణ్ తో షూటింగ్ లో పాల్గొంటూనే, మరోవైపు వరుసగా మ్యాగజైన్ కవర్ ఫోటోషూట్లను జాన్వీ షేర్ చేస్తోంది.**



## అబ్బాయిలు సిగ్గుతో తల దించుకునే

# సలహా ఇచ్చిన ఊర్ఫీ

సోషల్ మీడియా డిజిటల్ యుగంలో యూత్ క్లిక్ లు లైక్ ల హోరులో కొట్టుకుపోతోంది. ఎన్ని లైక్ లు వస్తే అంత క్రేజ్. ఎన్ని షేర్లు అయితే అంతగా ఆదాయం. కారణం ఏదైనా డబ్బు సంపాదించడానికి యువతరం ఎంచుకుంటున్న ఈ మార్గం తీవ్రమైన విమర్శలకు తావిస్తోంది. ధనార్జన కోసం అతిగా దిగజారిపోవడానికి కూడా యువతరం వెనకాడటం లేదు. ఇన్ స్టా, యూట్యూబ్ సహా ఇతర మార్గాల్లో ఆదాయాల కోసం వెంపర్లాటలో అందమైన అమ్మాయిలు విలువలకు తిలోదకాలిచ్చి వలువలు ఒలిచేస్తుంటే, అది చూస్తున్న సాంప్రదాయవాదులు ప్రపంచం ఎటు పోతోంది! అంటూ విలవిలలాడుతున్నారు. సెలబ్రిటీలు, సామాన్యులు అనే తేడా ఏం లేదు ఇప్పుడు. అందరికీ సమాన హోదా లభిస్తోంది సోషల్ మీడియాలో. క్లిక్ లు లైక్ లు పెంచుకునే తంత్రం తెలిస్తే చాలు. చాలా మంది సామాన్యులు కూడా సెలబ్రిటీలు అయిపోతున్నారు. యూట్యూబర్లుగా, ఇన్ ఫ్లూయెన్సర్లుగా, బ్లాగర్లుగా ఎదిగేస్తున్నారు. సెలబ్రిటీలు బోల్డ్ ఫోటోషూట్లతో యూత్ కి గాలం వేస్తున్నారు. ఊర్ఫీ జావేద్ లాంటి ఒక మోడల్ కం నటి ఎలా పాపులరైందో అందరికీ తెలుసు. ఊర్ఫీని అనుసరించేవాళ్లు కోకొల్లలు. అయితే సాన్య మల్హోత్రా లాంటి కొందరు కొంత ట్రెడిషన్ ని అనుసరిస్తున్నారు. ఫిట్ నెస్ కోసం జిమ్ లో శ్రమించే వీడియోలు, ఫోటోలను షేర్ చేసినా కానీ టూమచ్ అనిపించేవి ఏవీ కనిపించవు. అయితే అందుకు భిన్నంగా ఊర్ఫీ జావేద్ లాంటి నటీమణి ఫ్యాషన్ సెన్స్ పేరుతో నగ్నత్వాన్ని ప్రమోట్ చేసిన సందర్భాలున్నాయి. దీనిపై చాలా విమర్శలు వచ్చాయి. వివాదాలతో నిరంతరం అంటకాగడం ద్వారా కూడా పబ్లిక్ లో పాపులరైంది ఊర్ఫీ. ఏది ఏమైనా, సోషల్ మీడియా రెవెన్యూని, వాటి ద్వారా ప్రకటనల ఆదాయాన్ని పెంచుకోవడంలో ఊర్ఫీ పెద్ద సక్సెసైంది. ఇప్పుడు చాలా మంది యూత్ తనను అనుకరించేవాళ్లు ఉన్నారు. ఇదిలా ఉంటే, అమ్మాయిలు అయితే అందాలను ప్రదర్శిస్తే చాలు.. అదే అబ్బాయిలకు ఫాలోవర్స్ పెరగాలంటే ఎలా? అంటూ సాన్య మల్హోత్రా నేరుగా ఊర్ఫీని ప్రశ్నించింది. అబ్బాయిలు కూడా ఆ* , బూ* ని ప్రదర్శిస్తే చాలు.. అంటూ బోల్డ్ సలహా ఇచ్చింది ఊర్ఫీ జావేద్. అంతేకాదు అబ్బాయిలు బోల్డ్ గా ఏదైనా చూపిస్తే చూడటం తనకు చాలా ఇష్టం అని కూడా చెప్పింది. అంతేకాదు.. గయ్స్ మీ ఆ* , బూ*(B**bs) ని యథేచ్ఛగా ప్రదర్శించండి అంటూ ఉచిత సలహా కూడా పడేసింది. సాన్యా వర్సెస్ ఊర్ఫీ చర్చల్లో నిజం ఉన్నా కానీ, మరీ బోల్డ్ గా ఆ సలహాలు వినేందుకు అబ్బాయిలే కాస్త సిగ్గు పడుతున్నారు.

Printed, Published and Owned by SIRIGADA PRASAD and Printed at INDUR OFFSET PRINTERS, Opposite Cheer Hanuman Temple, Weekly Bazar, Nizamabad District,Telangana 503001., and Published at: H.No. 3-3-486/2, Gayathrinagar, Varni road, Nizamabad District, Telangana - 503001.,Editor: SIRIGADA PRASAD. RNI.No. TELTEL/2010/32350. Cell ;9948884497. prasadsirigada27@gmail.com